




# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ








| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 157 | ది. 23-8-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 157 | Date : 23-8-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


## 50 గంటల అరెస్టుతో ఉద్యోగాలే పోతుంటే..!

### -పీఎం, సీఎంలకు ఊరటా?: ప్రధాని మోదీ



**పాట్నా, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. బీహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం?" అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# చోద్యం చూస్తున్నారా..?

### -'బీహార్ ఓట్ల తొలగింపు'లో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం




**న్యూఢిల్లీ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** బీహార్ ఓటర్ల తొలగింపు వ్యవహారంలో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు.. ముఖ్యంగా ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల తరపున స్పందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని కోర్టు అభిప్రాయపడింది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడిన అంశంపై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ అంశంపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ (ఎస్.ఐ.ఆర్.) ప్రక్రియను చేపట్టింది. ఇందులో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ, ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలుగానీ, ఫిర్యాదు గానీ చేయలేదు అని ఈసీ పేర్కొంది.ఈ క్రమంలో పార్టీల నిష్క్రియతపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "మీరు ఏమి చేస్తున్నారు?.. చోద్యం చూస్తున్నారా? అంటూ రాజకీయ పార్టీలను, ప్రత్యేకించి విపక్షాలను ప్రశ్నించింది. ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదేనని కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారనీ వ్యాఖ్యానించింది. బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి. అసలు రాజకీయ నాయకులు ప్రజలకు ఎందుకు దూరంగా ఉన్నారు..? అని నిలదీసింది. ఈ కేసులో 12 ప్రధాన రాజకీయ పార్టీలను ఇంప్లీడ్(పక్షాలుగా చేరుస్తూ) చేస్తూ పార్టీలు తమ కార్యకర్తలకు ఓటర్ల ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం చేయాలని ఈ సీఐ సూచించిన 11 పత్రాలు లేదంటే ఆధార్ కార్డు ఆధారంగా ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.బీహార్‌లో 65 లక్షల ఓటర్ల తొలగింపుపై ఈసీ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు.. ఆగస్టు 1న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల వివరాలు రాష్ట్రంలోని 38 జిల్లాల ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రచురించాం మరణాలు, ఇతర ప్రాంతాలకు వలస, డూప్లికేట్ నమోదు కారణాలతో తొలగింపు ప్రక్రియ కొనసాగింది. భౌతిక ప్రతులను పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించబడ్డాయి. ప్రచారం కోసం పత్రికలు, రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేశాం. ఈ చర్యలు ఆగస్టు 14న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఎందుకు తొలగించారో.. ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఓటర్ల విశ్వాసాన్ని పొందాలంటే పూర్తి పారదర్శకత అవసరం. తొలగించిన ఓటర్ల బూత్‌వారీగా జాబితా తొలగింపు కారణాలతో సహా జిల్లా స్థాయిలో పంచాయతీ కార్యాలయాల్లో అలాగే ఆధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అదే సమయంలో ఆధార్ కార్డును గుర్తింపు పత్రంగా ఉపయోగించవచ్చు అని కోర్టు గత ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## రాష్టానికి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించండి

- ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రిని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి...ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

# త్వరలో జోగులాంబ ఆలయానికి పూర్వ వైభవం

- రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం
- రూ. 4.9 కోట్లతో తక్షణమే పనులు ప్రారంభం
- పాల్గొన్న ప్రముఖులు చిన్నారెడ్డి, శైలజా రామయ్యర్, వెంకట్రావు,, గోవింద హరి



**హైదరాబాద్,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** జోగులాంబ ఆలయానికి త్వరలోనే పూర్వ వైభవం కల్పించాలని, అందుకు రూ. 345 కోట్లతో మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తూ ఐదవ శక్తి పీఠం జోగులాంబ ఆలయ పునరుద్ధరణ కమిటీ ప్రత్యేక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.శుక్రవారం మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అధ్యక్షతన జరిగిన జోగులాంబ ఆలయ పునరుద్ధరణ కమిటీ ప్రత్యేక సమావేశంలో ఎండోమెంట్స్ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ వెంకట్రావు, ధార్మిక సలహాదారు, స్థపతి గోవింద హరి , మూర్తి, రోడ్లు, భవనాలు, ఆర్కియాలాజీ, ఎండోమెంట్స్ సహా పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. జోగులాంబ ఆలయ పునరుద్ధరణ కోసం రూ. 4.9 కోట్లతో తక్షణమే పనులు ప్రారంభించాలని, ఆలయ పునరుద్ధరణ పనులు మూడు దశలలో చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి తెలిపారు.హైవేలలో షైనేజ్ బోర్డులు ఏర్పాటు చేయాలని, అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని, సౌండ్ అండ్ లైట్ షో, బస్ స్టాండ్స్ నిర్మాణాలు వెంటనే చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి పేర్కొన్నారు.రానున్న రోజుల్లో యాగ శాలలు, గోశాల, పెద్ద మ్యూజియం, సీసీటీవీ లు, కార్ పార్కింగ్, ప్రవచనం కేంద్రం, ఆలయ పురాతన కట్టడాలకు ఇబ్బంది కలిగించకుండా నూతన నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు చిన్నారెడ్డి వివరించారు.

## దేశానికే ఆదర్శంగా ఏపీ 'నైపుణ్యం పోర్టల్': నారా లోకేశ్

**అమరావతి,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న 'నైపుణ్యం పోర్టల్'ను దేశానికే ఆదర్శంగా నిలిచేలా రూపొందించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అవసరాలకు, యువత నైపుణ్యాలకు మధ్య వారధిగా ఈ పోర్టల్ పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో నైపుణ్య అభివృద్ధి శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ కీలక ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ నెలలో ఈ పోర్టల్‌ను ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని లోకేశ్ సూచించారు. ఈ సందర్భంగా అధికారులు పోర్టల్ పనితీరు, దాని లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం మంత్రి పోర్టల్ డెమోను పరిశీలించారు. దేశంలో మరెక్కడా ఇలాంటి సమగ్రమైన పోర్టల్ లేదని ఆయన ప్రశంసించారు. ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ స్కీమ్‌తో 'నైపుణ్యం పోర్టల్'ను అనుసంధానించాలని ఆయన అధికారులకు సూచనలు చేశారు.

## ఆగష్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- నాదెండ్ల మనోహర్, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి

**విజయవాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ప్రజలకు సంక్షేమంతోపాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగష్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆవిధంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్ట్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. 6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్స్ కి అప్రూవల్ ఇచ్చామని,కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్ లో ధరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు.


In the Court of the
II Addl. Senior Civil Judge
At Vijayawada
I.P. No. 84/2024

Between :-
Dhanala Sravana Sandhya ... Petitioner
And
1). Tupakula Durga Bhavani @ Vaddadi Durga Bhavani
2). Kotari Bajji Amareswara Rao ... Respondants

To
R-1:Tupakula Durga Bhavani @ Vaddadi Durga Bhavani, W/o. Vaddadi Anantha Kumar, D/o. Tupakula Ramana, Hindu, Aged 37 Years, Properties and House Wife, R/o. VMC Colony, D.No. 5-6-30/45, Lambadipeta, Vijayawada.

పై నెంబరు పిటీషనులో 1వ Respondant అయిన మీరు ఎన్ని పర్యాయములు కోర్టు వారు పంపిన Summons తీసుకొనక కాలయాపన చేయుచుండుటవలన శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం, పేపరు ప్రచురణ ద్వారా ది. 17-09-2025 తేదీన ఉ. 10-30 గంటలకు వాయిదా వేసినారు. సదరు ది. 17-09-2025 తేదీన ఉ. 10-30 గంటలకు పైన తెల్పిన కోర్టు ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ వరోక్షముగా తీర్మానించెదరు.

**వాయిదా తేది : 17-09-2025**

ఇట్లు
Ch. Ratna Sekhar
V.V. Raghavaiah
Advocates for Petitioners
Vijayawada
Cell No. 9966163436.
22-8-2025


# శాంతి భద్రతల సంరక్షణలో రాష్ట్రం నెంబర్ వన్

- పోలీస్ సిబ్బంది జీవితాలు పణంగా పెట్టి సేవలందిస్తున్నారు
- శాంతిభద్రతలతోనే పెట్టుబడులు సాధ్యం
- విద్యా విధానంలో కొత్త ఒరవడి





**హైదరాబాద్,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది, మూడు రోజుల సదస్సు ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారసులను అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. నియామక సమయంలో లేని లింగ వివక్ష విధుల్లో చూపడం సరైనది కాదని, మహిళ పోలీసులో మహిళా అనే పదాన్ని తొలగించాలన్న సిఫారసు మంచి ఆలోచనని , రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ సిఫారసు తో తాను ఏకీభవిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. నియామక సమయంలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్న నేపథ్యంలో విధుల్లో కూడా సమానంగా చూడాలన్న ప్రతిపాదన సరైందేనని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు, యూనిఫామ్ అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్ గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవనస్థితిగతులను ఏరకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే, పెట్టుబడులు రావాలి అంటే శాంతి భద్రతలు బాగుండాలి, అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు. అంకిత భావంతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది సాకారం అవుతుంది అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు, ఉత్సవాలు జరిగాయి పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు. పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన అవసరాలు కార్యాలయాల భవనాలు, పోలీస్ స్టేషన్ లు, సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావాలని పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యా విధానంలో కొత్త ఒరవడిని ప్రజా ప్రభుత్వం సృష్టిస్తుందని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక్కో స్కూల్ ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒకేసారి 104 పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలు చదువుకునేందుకు ఒక యంగ్ ఇండియా ఇప్పటికే ప్రారంభించామని అది బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం తెలిపారు. సామాజిక ఒత్తిడి, ఉన్నతాధికారుల ఒత్తిడి, రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది వారి పిల్లల చదువులపై దృష్టి పెట్టే పరిస్థితి ఉండదు, ఈ విషయంలో తల్లిదండ్రులుగా వారు ఆందోళనలో ఉంటారని గమనించి మంచి విద్యను అందించాలని, పోలీసు పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ రాష్ట్రం మనది దీన్ని రక్షించుకునే వాతావరణం ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని వర్క్ షాప్ లు నిర్వహించాలని డిప్యూటీ సీఎం పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.






# కాంగ్రెస్ తో జగన్ రాజీ?

- జగన్మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీతో సయోధ్య కుదుర్చుకున్నారా?
- సరైన టైంలో ఇండియా కూటమిలో చేరుతానని చెప్పారా..?
- తన పార్టీ ఎంపీని రాయభారానికి పంపించారా?
- అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది.



**న్యూఢిల్లీ, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వైసీపీ ఎంపీ ఒకరు సమావేశం అయ్యారు. దీంతో సదరు ఎంపీ పార్టీ మారుతారని ప్రచారం జరిగింది. కానీ ఆ వైసీపీ ఎంపీ ఫుల్ క్లారిటీ ఇచ్చారు. తాను పార్టీ మారే ఉద్దేశం లేదని తేల్చి చెప్పారు. దీంతో ఆయన జగన్ ఆదేశాలతోనే కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఖర్గేతో భేటీ అయ్యారని ఢిల్లీ వర్గాలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. జాతీయస్థాయిలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలోనే జగన్ ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఒకవైపు బిజెపికి మద్దతు ఇస్తూనే.. కాంగ్రెస్ పార్టీకి దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నది ప్రధాన ప్రచారం. ఇటీవల ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి వైసిపి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వైసిపి ఎంపి కాంగ్రెస్ అధ్యక్షుడితో సమావేశం కావడం కొత్త చర్చకు దారితీసింది.

**బిజెపి పై అపనమ్మకం..** ప్రస్తుతం బిజెపి తెలుగుదేశం పార్టీకి కీలక మిత్రపక్షం. ఆ రెండు పార్టీల బలం రోజురోజుకు బలపడుతోంది. 2029 ఎన్నికల్లో సైతం ఆ రెండు పార్టీలు కలిసే వెళ్తాయి. ఈ విషయంలో జగన్మోహన్ రెడ్డికి స్పష్టత ఉంది. ఏపీలో కూటమి ప్రభుత్వం తనను ఇబ్బంది పెడుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై కూడా వరుసగా కేసులు నమోదవుతున్నాయి. అరెస్టుల పర్వం కొనసాగుతోంది. జగన్మోహన్ రెడ్డి పై కూటమి ప్రభుత్వం పట్టు బిగిస్తోంది. అయితే ఈ విషయంలో బిజెపి నుంచి కనీస స్థాయిలో భరోసా లభించడం లేదు. అయితే బిజెపి మరింతగా తన విషయంలో కఠినం అవుతుందని జగన్మోహన్ రెడ్డికి తెలుసు. దానికి అడ్డుకట్ట వేయాలంటే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థికి మద్దతు తప్పనిసరి. అందుకే బిజెపి అడిగిందే తరువాయి మద్దతు ప్రకటించారు జగన్మోహన్ రెడ్డి. అయితే కేవలం తనపై ఉన్న కేసుల భయంతోనే జగన్మోహన్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి తలవంచాల్సి వస్తోంది.

## డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా"డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" వేడుకలు.....



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22, (వార్తాప్రభ) :** గుండ్ల పోచంపల్లి మైసమ్మ గూడ లో గల డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో నిర్వహించిన "డిఆర్ఎస్ ఎంయూఎన్ 2025" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఇలాంటి ఈవెంట్ లను నిర్వహించడం ద్వారా విద్యార్థులలో సామాజిక స్పృహ, క్లిష్టతరమైన సమస్యల పరిష్కారం, నాయకత్వ లక్షణాలు వంటి వాటిని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఏకె.అగర్వాల్, గర్వ్ అగర్వాల్, ప్రిన్సిపల్ వేణు గోపాల్, పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం – 129వ డివిజన్, టీఎస్ఐఐసీ కాలనీలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి దేవాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన వార్షికోత్సవ వేడుకల్లో, ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... "అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించాని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండారు సురేష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ జనార్ధన్ రెడ్డి, హరి కృష్ణ రెడ్డి, కాలనీ అధ్యక్షులు నేతి రాజ్, శ్రీనివాస్ రెడ్డి, మేఘన రెడ్డి, సత్తి రెడ్డి, ఆకుల శ్రీధర్, సంపంగి వెంకటేష్, సురేందర్ రెడ్డి, యాదమ్మ, అన్నపూర్ణ, రమ్య, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసును చేదించిన బాలనగర్ జోన్ పోలీసులు

**నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్న కూకట్ పల్లి పోలీసులు.**

**బాలానగర్ డిసిపి కె.సురేష్ కుమార్, ఏసీపీ రవి కిరణ్ రెడ్డి పర్యవేక్షణలో ఐదు బృందాలు ముమ్మర గాలింపు చేపట్టారు.**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 22(వారాప్రభ):** కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంగీత్ నగర్ లో సంచలనం సృష్టించిన సహస్ర హత్య కేసును బాలానగర్ డిసిపి సురేష్ కుమార్ నేతృత్వంలో కూకట్ పల్లి లా అండ్ ఆర్డర్ పోలీసులు ఐదు రోజుల శ్రమించి నిందితుడైన మైనర్ బాలుడిని అరెస్టు చేశారు. హత్య జరిగిన రోజు నుండి సైంటిఫిక్ ఎవిడెన్స్ తో పాటు సీసీటీవీ ఫుటేజ్ లను పరిశీలిస్తూ అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను విచారించడమే కాకుండా మరిన్ని ఆధారాలను సేకరించారు. రెండు రోజులుగా తల్లిదండ్రుల సైతం విచారించి వివరాలను సేకరించి శుక్రవారం సాయంత్రం ఆ బాలుడికి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆ బాలుడు హత్య జరిగిన ప్రాంతం నుండి పక్కనే ఉన్న పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడని పోలీసులు నిద్దరించారు. అదేవిధంగా హత్య జరగడానికి ముందు అసలు ఎలా చేయాలి? ఎలా బయటికి రావాలనే దానిపైన పాయింట్ ఒక పేపర్ పైన రాసుకొని మరి చివరన మిషన్ డన్ అని ఉన్న లెటర్ ను విడుదల చేశారు. హత్య జరిగిన రోజు నుండి అనుమానం రావడంతో శుక్రవారం స్కూల్ కి వెళ్ళిన బాలుడిని విచారించి అదుపులోకి తీసుకున్నారు.

## సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ను పరామర్శించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**కూకట్ పల్లి, ఆగస్ట్ 22(వార్తాప్రభ):** సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కూకట్‌పల్లి రాందేవ్ రావు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శుక్రవారం హాస్పిటల్‌ను సందర్శించి వెంకట్ ని పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరు,ప్రస్తుతం జరుగుతున్న చికిత్స విధానం గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యాధునిక వైద్య సదుపాయాలను వినియోగించి వెంకట్ త్వరగా కోలుకునే విధంగా చూడాలని ఆయన వైద్యులను కోరారు. ఈ సందర్భంగా విద్యా వెంకట్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాందేవరావు ఆసుపత్రి సీఈవో డాక్టర్ యోబు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి మాత కృప అందరిపై ఉండాలి!!

● మహిళలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి ● అమ్మవారి కరుణకై లక్ష గాజుల కుంకుమ పూజ ● రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 22 (వార్తాప్రభ ప్రతినిధి)**వాసవి మాత కృప నియోజకవర్గ ప్రజలు అందరిపై ఉండాలి అని రామగుండం బిజెపి నేత కందుల సంధ్యారాణి ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం మార్కండేయ కాలనీలోని ఆర్యవైశ్య మహిళలు చేపట్టిన వాసవి మాత లక్ష్మీదేవి లక్ష గాజుల కుంకుమ పూజలో సంధ్యారాణి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడారు. మహిళలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి అని అన్నారు. వాసవి మాతకు శ్రీ మహాలక్ష్మి అలంకరణ చేసి, కరెన్సీ నోట్లతో అలంకరించి, ప్రత్యేక పూజలు చేయడం ఆనందాన్ని కలిగిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో హారిక, మమత, అమూల్య, రేఖ, శరణ్య, స్వరూప, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం ప్రజాపాలన లక్ష్యం!!

● ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలన్నదే సంకల్పం ● 9కోట్లతో అంతర్గాంలో అభివృద్ధి పనులు ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ రామగుండం: ఆగస్టు 22 (వార్తాప్రభ ప్రతినిధి)**అభివృద్ధి, సంక్షేమం ప్రజాపాలన లక్ష్యం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని అంతర్గాం మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు 9 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనుల నిర్మాణాలను ప్రారంభించారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యక్రమంలో మాట్లాడుతూ.... ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలన్నదే తన సంకల్పం అని తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు, తాగునీటి వసతి కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ఇక సంక్షేమ పథకాల విషయానికొస్తే లబ్ధిదారులందరికీ అత్యంత పారదర్శకంగా రేషన్ కార్డులను అందజేస్తున్నామని అన్నారు. గ్రామాలలో పంటలు బాగా పండడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.

**'సేవ్ హైదరాబాద్... చలో సెక్రటేరియట్" కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అరెస్ట్**



**శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (వార్తాప్రభ):**ఎన్నికలకు ముందు ప్రజలకు 6 గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా,హైదరాబాద్ లో ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు నిర్వహించిన సేవ్ హైదరాబాద్ ఛలో సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని సెక్రటేరియట్ దగ్గర పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేశారు.ప్రజల తరపున నిజమైన సమస్యలపై పోరాడిన నేతలను అణచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక ధోరణి అని స్పష్టంగా బయటపెడుతోందని గంగాధర్ రెడ్డి పేర్కొన్నారు.ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు కావస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు ఒక్కటి కూడా అమలు చేయలేకపోయిందనీ ఆరోపించారు.రైతులకు సాగునీరు ఇవ్వలేని ఈ సర్కారు,యూరియా కూడా సరఫరా చేయలేదని,ఇప్పుడు హైదరాబాద్ ఉచిత తాగునీటి పథకానికి కూడా పాతరేయాలని చూడటం వారి మూర?త్వానికి పరాకాష్ట అని అన్నారు.హైడ్రా వంటి దిక్కుమాలిన నిర్ణయాలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిన్నదని ప్రపంచస్థాయి నగరంగా ఎదుగుతున్న హైదరాబాద్‌కు ఈ ప్రభుత్వం అడ్డంకిగా మారి, సామాన్య ప్రజలకు శాపంగా మారిందన్నారు.అస్తవ్యస్తంగా మారిన డ్రైనేజీ వ్యవస్థ, వర్షాలతో ధ్వంసమైన రోడ్లతో ప్రజలు అవస్థలు పడుతుంటే,వాటిని పట్టించుకోవడం మానేసి,ఇప్పుడు ఫ్రీ వాటర్ స్కీమ్‌ను కూడా గండికొట్టే ప్రయత్నం చేస్తున్నారనీ విమర్శించారు.నిరుద్యోగులకు వాగ్దానం చేసిన ఉద్యోగాలు నెరవేరలేదు,పింఛన్లు,రేషన్ పంపిణీలో అవ్యవస్థలు,అవినీతి పెరిగాయనీ దుయ్యబట్టారు.పెట్రోల్,గ్యాస్,కరెంట్ బిల్లుల భారం, ధరల పెరుగుదలతో సాధారణ కుటుంబాలు కృంగిపోతున్నాయి.మహిళలకు ఇచ్చిన హామీలు అమలు కాలేదు గృహిణుల కోసం ప్రకటించిన పథకాలు వాయిదా పడుతూ వస్తున్నాయి.దళితుల కోసం ఇచ్చిన హామీలు మాయమాత్రాలుగా మిగిలాయిబీ డబుల్ బెడ్రూమ్ ఇళ్ల కల ప్రజలకు కలగానే మిగుస్తున్నారు.హైదరాబాద్ ప్రజలపై,తెలంగాణ ప్రజలపై మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి త్వరలోనే గట్టి గుణపాఠం చెబుతారని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ధ్వజమెత్తారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా అడ్డుకుంటున్న కేటీఆర్

● రానున్నది టిఆర్ఎస్ ప్రభుత్వమే ● ఆగస్టు 24 న జరిగే బిఆర్ఎస్ అసెంబ్లీ శ్రేణుల సమావేశాన్ని జయప్రదం చేయండి ● బి.ఆర్.ఎస్. నేత రవీందర్ యాదవ్ పిలుపు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 22 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం ముఖ్య నాయకుల సమావేశంకు గులాబీ సైనికులు పెద్ద ఎత్తున తరలి రావాలని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ రవీందర్ యాదవ్ కోరారు.ఆదివారం 24 న, మియాపూర్ లోని నరేన్ గార్డెన్స్ లో పెద్ద ఎత్తున ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లుగా వెల్లడించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరు కానున్నట్లు స్పష్టం చేశారు.శేరిలింగంపల్లిలోని ఉద్యమ కారులు,యువజన నాయకులు,పార్టీ కార్యకర్తలు, విద్యార్థి నేతలు,మహిళా సోదరీమణులు,గులాబీ సైనికులు భారీ సంఖ్యలో తరలి రావాలని రవీందర్ యాదవ్ కోరారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని..పార్టీ బలోపేతం గురించి చర్చిస్తారని తెలిపారు.నియోజకవర్గంలోని పార్టీ కార్యకర్తలు అంతా పాల్గొని సత్తా చాటాలని రవీందర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.రానున్న రోజుల్లో మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి రానుందని ధీమా వ్యక్తం చేశారు.కెసిఆర్ నాయకత్వంలో కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బలమైన పోరాటం చేస్తోంది అన్నారు.కొంతమంది పార్టీలు మారినంత మాత్రాన పార్టీకి వచ్చే నష్టం లేదు అన్నారు.శేరిలింగంపల్లిలో నిర్వహించ తలపెట్టిన సమావేశంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అని రవీందర్ యాదవ్ ప్రత్యేకంగా కోరారు.మియాపూర్, మాదాపూర్, చందానగర్,హాఫిజ్ పేట్, లింగంపల్లితో పాటు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు కదిలి రావాలి అని రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలలో తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులు...



**కూకట్ పల్లి, ఆగస్ట్ 22(వార్తాప్రభ):**జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ జనసేన పార్టీ ఆఫీసు వద్ద డాక్టర్ పద్మవిభవిషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు వేడుకలను టీటీడీ బోర్డు మెంబర్ బి.మహేందర్ రెడ్డి ,తెలంగాణ జనసేన పార్టీ ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాదారం రాజలింగం,వీర మహిళా అధ్యక్షురాలు కావ్య మండపాక, ప్రచార కమిటీ కార్యదర్శి సాగర్ ( ఆర్కే నాయుడు) సమక్షంలో కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మరియు నియోజకవర్గ నాయకులు యెడమ రాజేష్ , దామోదర్ రెడ్డి , సంపత్ నాయక్,సురేష్ రెడ్డి,నందగిరి సతీష్, రామలింగం,శిరీష, నిహారిక,నిఖిత తదితరులు పాల్గొని చిరంజీవికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## అసత్య ప్రచారం చేసారని యువకుడి ఆత్మహత్య



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** లక్ష్మీదేవిపల్లి, మండలం లోని పాత బంగారుచెలక గ్రామా నివాసి కోడి రెక్కల సుధీర్ (24) శుక్రవారం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. పాత బంగారుచెలక గ్రామంలో ఓ అక్రమ సంబంధం విషయంలో అదే గ్రామానికి చెందిన మరో నలుగురు వ్యక్తులు సుధీర్ పై తరచూ అసత్య ప్రచారం చేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. బెదిరింపులకు పాల్పడిన వారి పేర్లను సూసైడ్ నోట్లో రాసి మరి సుధీర్ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. నా చావుకు కారణం వీరేనని సూసైడ్ లేఖలో రాశాడు. దీంతో సుధీర్ తండ్రి లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై లక్ష్మీదేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్ మృతదేహానికి కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టంకు తరలించారు ఆ గ్రామంలో విషాద ఛాయలు ఆలుముకున్నాయి

## దరువు అంజన్నకు దాశరథి , సినారే అవార్డు ప్రదానం







**కుత్బుల్లాపూర్ ఆగస్టు 22, (వార్తాప్రభ) :** ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమం ఆహ్లాదకరంగా జరిగింది, జానపద, సంగీత, విద్య,సాహిత్య, సామాజిక సేవా, రంగాలలో సేవ చేసిన వారిని, అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి దాశరధి కృష్ణమాచార్య శతజయంతి ఉత్సవాలు పురస్కరించుకొని, డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతిని కలుపుకొని సంయుక్తంగా నిర్వహించిన దాశరధి సినారే ఎక్సలెన్స్ అవార్డు 2025 గాను ప్రజావాగ్గేయ కారులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు దరువు అంజన్నకు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఇందిరా మాట్లాడుతూ...దరువు అంజన్న తెలంగాణ ఉద్యమంలో అగ్ర భాగాన నిలిచాడని ఎంతో పోరాటపటిమ కనబరిచాడని అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా జానపద సాహిత్య, సామాజిక సేవ, విద్య రంగాలలో ఎనలేని ప్రతిభ కనబరుస్తున్నాడని అందుకుగాను ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందని ఆమె హర్ష భావం వ్యక్తం చేశారు, ఉపాధ్యక్షులు విల్సన్ మాట్లాడుతూ... దరువు అంజన్న కళారంగానికి, సామాజిక రంగానికి ఎనలేని కృషి చేస్తున్నారని ఆదరణ లేని కళాకారులకు ఒక దారి చూపిస్తున్నాడని ఆయనకు ఈ అవార్డు లభించడం గర్వంగా ఉందని అన్నారు, ప్రముఖ గాయని ప్రసన్న మాట్లాడుతూ...ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు దాశరధి సినారె 2025 ఎక్సలెన్స్ అవార్డు దరువు అంజన్న లాంటి ప్రజా కళాకారులకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత దరువు అంజన్న మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులను ఆదుకుంటుందని వారిలో ఉన్న ప్రతిభను వెలికితీస్తుందని భవిష్యత్తులో మంచి మంచి కార్యక్రమాలు చేపట్టి కళాకారులను ఉత్సాహపరుస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషా సాంస్కృతిక టూరిజం ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు తమపై నమ్మకంతో ఇచ్చిన సలహాదారుల బాధ్యతను గురతర బాధ్యతతో నిర్వహిస్తామని, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ వారు నేను చేస్తున్న సేవలను గుర్తించి తనకు దాశరథి కృష్ణమాచార్య డాక్టర్ సి.నారాయణరెడ్డి సంయుక్త అవార్డును ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## మెగాస్టార్ జన్మదిన దిన వేడుకలను ఘనంగా చేసిన అభిమానులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సుజాతనగర్, మున్సిపాలిటీ కేంద్రం లో మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఎంతో ఘనంగా అభిమాన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు అభిమానులు అందరూ మెగాస్టార్ చిరంజీవి అన్నయ్యకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు తెలుగు సినిమా ఇండస్ట్రీకి మరియు కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లు అందించి ఎంతో సేవలు అందించి చిరంజీవి చూపించిన సేవాభావం మమకారం స్ఫూర్తిదాయకమని అన్నారు ఆయన ఆరోగ్యం ఆయుస్సు కలగాలని కోరుకుంటూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు

# ఎడిటోరియల్

## లోకల్ వార్‌కు జనసేన రెడీ...!

స్థానిక ఎన్నికలకు జనసేన గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాది లేదా.. ఆ మధ్య కాలంలో స్థానిక సంస్థలకు రాష్ట్రం రెడీ అవుతుంది. పట్టణాలు, నగరాలు, మునిసిపాలిటీల సంగతి ఎలా ఉన్నా.. గ్రామీణ స్థాయిలో తన సత్తా చాటుకునేందుకు జనసేన రెడీ అవుతోంది. ప్రస్తుతం వైసీపీకి సాను భూతి ఉన్న గ్రామీణ ప్రాంతాల్లో ఎప్పటి నుంచో వ్యూహాత్మకంగా జనసేన అడుగులు వేస్తోంది. పట్టణ, నగర పరిధిలో టీడీపీ ఎలానూ దూకుడుగా ఉంది. దీని జోలికి పోకుండా.. గ్రామీణ ప్రాంతాలను టార్గెట్ చేసుకుంటోంది.ఈ క్రమంలో గ్రామీణ భారతంలో వైసీపీ సానుభూతిని తనకు అనుకూలంగా మలుచుకోవడం ద్వారా.. వైసీపీకి షాకివ్వబోతోంది.. 2029 ఎన్నికలకు సంపూర్ణంగా జనసేన విస్తరించేలా ఆ పార్టీ వ్యూహాత్మకంగా పావులు కదుపుతోంది. సాధారణంగా రాజకీయాల్లో ఎత్తులు-పై ఎత్తులు కామన్‌గానే ఉంటాయి. దీనిని ఎవరూ కాద నలేరు. సో.. ఇలానే జనసేన కూడా తన వ్యూహానికి పదును పెంచుతోంది. ఈ పరంపరలో.. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడం ఒక భాగం. ఇప్పటికే రహదారుల నిర్మాణం సహా.. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది.మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకాన్ని డెవలప్ చేసేందుకు, మరింత ఎక్కువ మందికి ఉపాధి కల్పించేందుకు జనసేన అడుగులు వేసింది. ఇది తొలి విజయం కాగా.. తర్వాత కాలంలో 15వ ఆర్థిక సంఘం నిధులను నేరుగా గ్రామ పంచాయతీలకు పంపించి.. పంచాయతీ నిధులను రాష్ట్ర సర్కారు వాడుకోకుండా చర్యలు తీసుకుంది. ఇది కూడా.. గ్రామీణ ప్రాంతాలకు మేలు చేసింది. ఒకప్పుడు పంచాయతీ పెద్దలు నిధుల కోసం ఎదురు చూసే పరిస్థితి నుంచి ఇప్పుడు వారికి చేతి నిండా నిధులు ఉండేలా జనసేన జాగ్రత్తలు తీసుకుంది.ఇక, తాజాగా నాలా చట్టం కింద వచ్చే పన్నుల సొమ్మును పూర్తిగా పంచాయతీలకు అప్పగించేలా కూడా.. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చర్యలు తీసుకున్నారు. ఇది మరింతగా మేలు చేయ నుంది. నాలా కింద వచ్చే సొమ్మును తమకు ఇవ్వాలని ఎప్పటి నుంచో గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ ఉంది. ఇప్పుడది సాకారం కానుంది. ఈ పరిణామాలను గమనిస్తే.. జనసేన గ్రామీణ ప్రాంతాలపై పెద్ద వ్యూహమే రెడీ చేసుకుని అడుగులు వేస్తున్నట్టు తెలుస్తోంది. మరి ఇది ఎన్నికల సమయానికి పెద్ద ఎస్సెట్గా మారనుందన్న చర్చ కూడా తెరమీదికి వచ్చింది.

## ఎన్డీఏ కార్యాలయంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా సిటీ వైడ్ చిరంజీవి యువసేన అధ్యక్షుడు పులిచేరి రమేష్ బాబు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా వేడుకలు జరిగాయి...భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, జనసేన కృష్ణా పెన్నా రీజనల్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి కూటమి నేతలతో కలిసి పాల్గొని కేక్ కట్ చేశారు . సిటీ వైడ్ చిరంజీవి యువసేన అధ్యక్షుడు పులిచేరి రమేష్బాబు మాట్లాడుతూ చిరంజీవి స్థాపించిన ఐ బ్యాంకు, బ్లడ్ బ్యాంకులు తనలోని మానవత్వానికి నిదర్శనమని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ 3 వేలు చొప్పున 9 వేల ప్రోత్సాహకాన్ని అందించారు.. చిరంజీవి కి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని పులి చేరి రమేష్ బాబు కోరారు.. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ,పేటేటి నాంచారయ్య, లింగం శివప్రసాద్, బాదర్ల శివ, పోలిశెట్టి శివ, వేవిన నాగరాజు, పల్లంటి అది, బావిశెట్టి శ్రీనివాస్, ఆకుల రవిశంకర్, అడ్డగిరి పుల్లారావు, పైలా సురేష్, అవ్వారు బుల్లబ్బాయి, కోలపల్లి గణేష్, పచ్చిపులుసు శివప్రసాద్, నున్న కృష్ణ ఆకారపు విజయ కుమారి, దేవిన హరిప్రసాద్ సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

## నిత్య సత్యాలు



ఎక్కువ ఉంటే ఆస్తులు
వారు కాదు సంపన్నులు
జీవితాల్లో ఆప్తులు
ఉన్నవారు సంపన్నులు
సంతృప్తి లేని వారు
కాదు ఐశ్వర్యవంతులు
లేమిలోన తృప్తి ఉన్న
వారు ఐశ్వర్యవంతులు
హాయిగా నిద్రపోయే
కష్టజీవులే ధన్యులు
నెమ్మది లేని మనుషులు
కడు దురదృష్టవంతులు
జీవితాల్లో అతిముఖ్యము
మనసుల్లో సమాధానము
అది లేని మరుక్షణము
స్వర్గమైన అది నరకము

**గద్వాల సోమన్న,**
9966414580

# "మీ సమస్యల్ని తప్పక పరిశీలిస్తాం

● ఐఎంఏ రాష్ట్ర బృందానికి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో వైద్య ఆరోగ్య రంగాలలో సేవల్ని మరింత విస్తృతపరచడంలోనూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలోనూ రాష్ట్ర ఐఎంఏ ఎల్లప్పుడు ప్రభుత్వంకుసహకరిస్తుందని ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జి నందకిషోర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి తెలిపారు . రాష్ట్రంలోని ఐఎంఏ లో 25 వేల మంది వైద్యులు ఉన్నారని, వైద్యుల ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి కి వివరించి, మే మో రాండ%శ% ను అందజేశారు ముఖ్యంగా వైద్యులపై దాడుల విషయంలో ప్రస్తుతం ఉన్న చట్టంలో మరికొన్ని మార్పులు చేయాలని, ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ల విషయంలో అగ్నిమాక శాఖ నిబంధనలను కొన్నింటిని సవరించాలని, అలానే 10 పడకల లోపు ఆసుపత్రుల విషయంలో మరిన్ని సడవింపులు అవసరమని, ఫైర్ఎన్ ఓ సి రెన్యువల్ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెట్టాలని ముఖ్యమంత్రికి వివరించారు . ఐఎంఏ వై ద్య బృందం వివరించిన సమస్యలన్నీ శ్రద్ధగా విన్న చంద్రబాబు నాయుడు సమస్యలన్నిటిని తప్పక పరిశీలించి సత్వర చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని డాక్టర్ నందకిషోర్ తెలిపారు .ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐఎంఏ రాష్ట్ర పూర్వ అధ్యక్షులు, డాక్టర్ ఎం జె సి నాయుడు,డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వవిద్యాలయం పాలక కమిటీ సభ్యులు డాక్టర్ ఎస్ సురేష్ తదితరులు ఉన్నారు.

# వినియోగదారులకు భారత్ గ్యాస్ సేవలు ప్రశంసనీయం

## రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి









**విజయవాడ పశ్చిమ, ఆగస్ట్ 22: (వార్తా ప్రభ ప్రతినిధి)** వినియోగదారులకు భారత్ గ్యాస్ ప్రశంసనీయమైన సేవలను అందజేస్తుందని రాష్ట్ర సమాచార శాఖ మాత్యులు కె.పార్థసారథి అన్నారు. శుక్రవారం విద్యాధరపురంలో శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీ హరిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరం, మహిళల వంటల పోటీల కార్యక్రమాలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా భారత్ గ్యాస్ విజయవాడ టెరిటరీ స్థాయిలో భారత్ గ్యాస్ కొత్త కస్టమర్లకు లక్కీ డ్రా నిర్వహించి ప్రథమ బహుమతి మోటార్ సైకిల్, ద్వితీయ బహుమతులు రెండు టీవీలు, తృతీయ బహుమతులుగా రిఫ్రిజిరేటర్ లను గెలుపొందిన విజేతల పేర్లను ప్రకటించారు. అలాగే వంటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ కేవలం లాభాపేక్షతో కాకుండా వినియోగదారుల భద్రతకు, శ్రేయస్సుకు భారత్ గ్యాస్ మంచి ప్రాధాన్యతనిస్తోందని అన్నారు. అలాగే మహిళలు వంట చేసేటప్పుడు ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు నిర్ణయం మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లను అందజేస్తుందని చెప్పారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఉజ్వల పథకం ద్వారా మహిళలకు వంటగ్యాస్ ను అందజేస్తుందన్నారు. రాష్ట్రంలో దీపం పథకం కింద పేదలకు అత్యధికంగా వంటగ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే చదువుకునే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం అందజేశామని మంత్రి వివరించారు. వినియోగదారులకు అవసరమైన సేఫ్టీ క్లినిక్ తదితర సామాజిక సేవా కార్యక్రమాలను శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీ హరిబాబు నిర్వహిస్తున్న తీరు అభినందనీయమని మంత్రి పార్థసారథి ప్రశంసించారు. భారత్ గ్యాస్ విజయవాడ టెరిటరీ మేనేజర్ సి.టి. వేణుగోపాల్ మాట్లాడుతూ భారత్ గ్యాస్ కస్టమర్ల భద్రత, శ్రేయస్సు, నాణ్యమైన సేవలను అందించడంలో భారత్ గ్యాస్ ముందుంటుందని చెప్పారు. గత ఏడాది జూలైబి డిసెంబర్ మధ్యలో భారత్ గ్యాస్ కొత్త కనెక్షన్ లు తీసుకున్న సుమారు 12 వేల మందిలో లక్కీడీప్ ద్వారా విజేతలను నిర్ణయించడం జరిగిందన్నారు. వీరిలో బంపర్ ప్రైజ్ గా మోటార్ బైక్ ను తరుణశ్రీ భారత్ గ్యాస్ ఏజెన్సీ విజయవాడ వన్ టౌన్ కస్టమర్ మైసూరీ కీర్తన గెలుచుకున్నారని చెప్పారు. అలాగే బహుమతుల్లో ఎల్ఈడి టీవీలు, ఫ్రిజ్ లు, మిక్సీలు, గ్రైండర్లు, గ్లాస్ టాప్ స్టవ్ లు, ప్రెషర్ కుక్కర్లు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా బీపీసీఎల్ ఆగస్టు డిసెంబర్ 2025 కొత్త లక్కీ డ్రా స్కీం ను ఈ వేదిక మీద ప్రకటించడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ స్కీం కొత్త ఎల్పిజి కస్టమర్లతో పాటు రెండో సిలిండర్ తీసుకునే ప్రస్తుత భారత్ గ్యాస్ వినియోగదారులందరికీ వర్తిస్తుందని చెప్పారు. ఈ కొత్త స్కీం లో కూడా పై బహుమతులన్నీ ఉంటాయని చెప్పారు. శ్రీ భవాని గ్యాస్ కంపెనీ అధినేత గద్దె శ్రీ హరిబాబు మాట్లాడుతూ కొత్తగా గ్యాస్ కనెక్షన్లు తీసుకోవాలనుకున్న నూతన వినియోగదారులు భారత్ గ్యాస్ కనెక్షన్ తీసుకోవాలని కోరారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహించామని, అలాగే మహిళలకు వంటల పోటీలు నిర్వహించామని, వంట గ్యాస్ సేఫ్టీ క్లినిక్ ల ద్వారా వంట గ్యాస్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించామని చెప్పారు. అలాగే నేతాజీ హై స్కూల్లో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో భారత్ గ్యాస్ సేల్స్ ఆఫీసర్లు చాంద్ మొండల్, సందీప్ మిశ్రా, పలువురు భారత్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించిన శ్రీ భవాని హాస్పిటల్స్ కు చెందిన డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి ,డాక్టర్ దిలీప్ కుమార్ , బ్లోసంస్ హాస్పిటల్స్ వైద్యులకి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే వంటల పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచిన విమల కుమారికి టేబుల్ టాప్ గ్రైండర్, ద్వితీయ స్థానంలో నిలిచిన ఎల్. భవానికి మిక్సీ, తృతీయ స్థానం పొందిన ఏ. రూప రాణి కి కుక్కర్ బహుమతులుగా అందజేశారు.

# పి ఎస్ సి ఎమ్ ఆర్ కళాశాలలో య్యాంటి ర్యాగింగ్ మరియు డ్రగ్స్ అవగాహన సదస్సు









**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ(అటానమస్)లో కళాశాల మొదట సంవత్సరం చదువుచున్న విద్యార్థులకు 2025 ఆగస్టు 22న య్యాంటి ర్యాగింగ్ మరియు డ్రగ్స్ పై అవగాహన ప్రత్యేక సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విజయవాడ పశ్చిమ అసిస్టెంట్ సి.పి వెస్ట్ ఎన్ వి ఎస్ కె దుర్గారావు, కొత్తపేట పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ఆఫ్ పోలీస్ కొండల రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ ఉజ్వలమైన భవిష్యత్తు కోసం రాగింగ్కుమత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మరీ ముఖ్యంగా మత్తు పదార్థాలకు బానిసలు కాకుండాజీవితాన్ని చక్కదిద్దుకోవాలని అలాగే చుట్టుపక్కల ఎవరైనా డ్రగ్స్ పెడ్లర్స్ ఉంటే గమనించిన ఎడల తమ బాధ్యతగాభావించి పోలీస్ సిబ్బంది వారికి సమాచారం అందించవలసిందిగా చెప్పారు. సైబర్ నేరాలపై కనీస అవగాహన ఇప్పటి యువతకు కలిగి ఉండాలని ఉద్ఘాటించారు.అదేవిధంగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ ప్రోగ్రామ్లో భాగంగా మూడు రోజుల సైన్స్ఎడ్యుకేషనల్ ట్రిప్ ఆగస్టు 19 నుండి 21 వరకు గోరా సైన్స్ టెక్నో హన్ను దర్శించడమైనది. అభివృద్ధి చెందుతున్నఇంజనీర్లకు శాస్త్రీయ భావనలు మరియు సాంకేతిక ఆవిష్కరణల ఆచరణాత్మక ప్రదర్శనలను చూడటానికి వీలు కల్పించడం ఈ సందర్శన లక్ష్యం.ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ సి.ఎ. చిట్టా అమర్ సుదీర్ , ట్రెజరర్ కాజా రాఘవయ్య ,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. శరవణ కుమార్ , వైస్ ప్రెసిడెంట్ శ్రీ పొట్టి సురేంద్ర కుమార్ , డాక్టర్ ఏ.పతంజలి శాస్త్రి (వైస్ ప్రిన్సిపాల్) , డాక్టర్ ఏ. శ్రీనివాసరావు ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్, యస్ %డ% హెచ్విభాగాధిపతి డాక్టర్ ఓ.భాను శేఖర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ శక్తి పథకంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వైసిపి



**గొల్లపూడి, ఆగస్టు 22(వార్తా ప్రభ ప్రతినిధి)**: వైసీపీ పేటీఎం బ్యాచ్ శ్రీ శక్తి పథకంపై మళ్లీ ఫేక్ ప్రచారం తప్పులు వెతకడం మొదలుపెట్టారని, వారి మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని మండిపడ్డారు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఫైజాన్. గొల్లపూడిలో మీడియాతో ఆయన మాట్లాడుతూ ఎంతో బాధ్యతతో సూపర్ సిక్స్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ఎక్కడి నుంచి ఎక్కడికైనా రాష్ట్రంలో ప్రయాణించే విధంగా ఏర్పాటు చేసినటువంటి వ్యక్తి మన ప్రియతమ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఆరోజు మేనిఫెస్టోలో భాగంగా ఒక జిల్లా నుండి మరో జిల్లా బోర్డర్ వరకు మాత్రమే అని మేనిఫెస్టోలో చెప్పిన మన ఆడబిడ్డలు ఇబ్బంది పడకూడదు రాష్ట్రంలో ఎక్కడ నుండి ఎక్కడికైనా ప్రయాణించాలనే ఇదంతా 2. కోట్ల 64 లక్షల మంది మహిళలకు ఉపయోగపడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ పవన్ కళ్యాణ్ తో కలిసి శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించడం జరిగింది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని మహిళలు అంటున్న చూసి ఓర్వలేక ఈ వైయస్సార్ సిపి నాయకులు పేటీఎం బ్యాచ్ ఈరోజు ఆవాకుల జవాబులు పెరగటం విడ్డూరంగా ఉంది లేనిపోని ఫేక్ వీడియోలు ఏదో మహారాష్ట్రలో ఇతర రాష్ట్రంలో జరిగినటువంటి ఆర్టీసీ బస్సు ఘర్షణల్ని వీడియోల్ని పెట్టి ఫేక్ గా ప్రచారం చేస్తూ రాష్ట్ర లో శ్రీ శక్తి పథకం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని మహిళలు ఇబ్బంది పడుతున్నారని గొడవ సృష్టించడం కోసం చేస్తున్న పనులు ఇప్పటికైనా మానుకోవాలి మీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫేక్ పార్టీ ప్రతిదీ ఫేక్ న్యూస్ లు పెట్టి ప్రజల్ని ఇబ్బంది పెట్టాలని చూస్తే చూస్తూ ఊరుకోవటానికి ఈరోజు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గాని నాయకులు ఎవరు కూడా సిద్ధంగా లేరని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఈ ఫేక్ పేటియం రాసిన తగిన శిక్షలు విధించే వరకు ఊరుకోమని ఫైజాన్ మీడియాతో తెలియజేశారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేటీఎం బ్యాచ్.

## ఆకుపాటి ఆధ్వర్యంలో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**కనిగిరి ఆగస్టు 22 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణ రెండవ ఎంపీటీసీ సభ్యులు, ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకు పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో బెంగుళూరు బి నారాయణపురంలోని జిఎంఆర్ పీజీ నందు పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా కర్ణాటక రాయల్ పీపుల్స్ ఫ్రెంట్ అధ్యక్షులు మంజునాథ రాయల్ పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంజునాథ రాయల్ మాట్లాడుతూ స్వయంకృషితో సినీ పరిశ్రమలో మెగాస్టార్ గా, బ్లడ్ బ్యాంక్ స్థాపించి ఎంతోమందికి రక్తదానం అందించి, ప్రజాసేవలో సైతం మెగాస్టార్ అయినటువంటి చిరంజీవి ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మరెన్నో పుట్టినరోజులు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మహేంద్ర, పాలపర్తి రాంబాబు, ఆకుపాటి మిత్రబృందం పాల్గొన్నారు.

## వీధి దీపాలను ప్రారంభించిన కార్పొరేటర్ కొలుకుల జగన్



**జగద్గిరిగుట్ట ఆగస్టు 22, (వార్తాప్రభ) :** జగద్గిరిగుట్ట డివిజన్ కునమాలక్ష్మి నగర్ , రాజీవ్ గృహకల్ప సముదాయంలో గల బతుకమ్మ కుంట లో ఏర్పాటుచేసిన విద్యుత్ దీపాలను గురువారం డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి కోసం తాను శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బతుకమ్మ కుంట ప్రాంతంలో విద్యుత్ దీపాలు పనిచేయడం లేదని స్థానికులు ఫిర్యాదు చేయడంతో వెంటనే విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా రానున్న బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని విద్యుత్ దీపాల అవసరాన్ని గుర్తించి వెంటనే నూతన స్ట్రీట్ లైటులను ఏర్పాటు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గుంజ మహంకాళి, వెంకటేష్, రాజీవ్ గృహకల్ప మాజీ అధ్యక్షులు ప్రభాకర్, కె.వి.రాజు, హనుమంతు, గిరిబాబు, శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి - పేదల పాలిట వరం

**13 మందికి రూ.5,00,654 విలువైన చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)**



**జగ్గయ్యపేట ఆగష్టు 22 (వార్తప్రభ)** నియోజకవర్గానికి చెందిన కలగుంట్ల విజయలక్ష్మి, గోల్లా కృష్ణవేణి, షేక్ ఫాతే అహ్మద్, కొప్పు బ్లేస్సి, కలకంటి నాగరాజు, కలాలి పుల్లయ్య, గుంజి తిరుపతిరావు, షేక్ ఆలీ పాషా, కుంచపు శ్రీనివాసరావు, చింతకాయల శ్రీను, కమతాల హర్షిత్ వెంకట స్వాతి, పుట్టా జయదేవ్ లకు వివిధ అనారోగ్య సమస్యల కారణంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స అనంతరం వచ్చిన బిల్లులను సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం మంజూరు చేయబడింది.ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సిఫార్సు మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5,00,654 విలువైన చెక్కులను ఈరోజు ఎమ్మెల్యే తన నివాసంలో బాధితులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు నిజమైన వరం. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలు ఆర్థిక సమస్యల వల్ల చికిత్సలో ఇబ్బంది పడకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయం అందిస్తున్నారన్నారు. ప్రతి అర్హుడికి ఈ సాయం చేరేలా నేను కృషి చేస్తానని అన్నారు.ఇదే కాకుండా కూటమి ప్రభుత్వం అభివృద్ధి%-%సంక్షేమ కార్యక్రమాలను వేగంగా అమలు చేస్తోంది. విద్య, వైద్యం, మహిళా సాధికారత, యువత ఉపాధి, రైతు సంక్షేమం వంటి ప్రతీ రంగంలో కొత్త పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు మేలు చేసే పనిలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, గొట్టే నాగరాజు మరియు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు మల్లెల కొండయ్య, వేదులాపురి సైదా నాయకులు గాలం శ్రీను, షేక్ షబ్బు తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి బస్టాండ్‌లో పట్టపగలే చోరీ

**తాడిపత్రి ఆగస్టు 22 (వార్తప్రభ)** తాడిపత్రి ఆర్టీసీ బస్టాండ్‌లో పట్టపగలే చోరీ జరిగింది. నంద్యాల జిల్లా కోటపాడుకు చెందిన మారుతమ్మ అనే మహిళ ఆసుపత్రి నిమిత్తం శుక్రవారం పట్టణానికి వచ్చి, తిరిగి ఊరికి వెళ్తున్న సమయంలో ఉంగరాలు, నగదు ఉన్న ఆమె పట్టును గుర్తుతెలియని వ్యక్తులు దోచుకెళ్లారు. ఈ ఘటనపై బాధితురాలు టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పద్మ విభూషణ్, మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు పశ్చిమ నియోజకవర్గంలో శు క్రవారం ఘనంగా జరిగాయి విజయవాడ, పశ్చిమ నియోజకవర్గ చిరంజీవి యువత అధ్యక్షులు షేక్ మధు మస్తాన్ ఆధ్వర్యంలో చిట్టినగర్ విశ్వబ్రాహ్మణ కళ్యాణ మండపంలో చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ ప్రసాద్, ఎల్ శ్యామ్ ప్రసాద్, పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , కార్పొరేటర్లు మహాదేవు అప్పాజీరావు, మరుపిళ్ళ రాజేష్, మైలవరపు రత్నకుమారి దుర్గారావు ,చిరంజీవి అభిమానులు , కూటమి నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేశారు.

**సమాజ హితం కోరే గొప్ప వ్యక్తి మెగాస్టార్ చిరంజీవి**
**ఎస్ కృష్ణ ప్రసాద్, ఎల్ శ్యామ్ ప్రసాద్**

అఖిల భారత చిరంజీవి యువత ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ ప్రసాద్, ఎల్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ మెగాస్టార్ చిరంజీవి సినిమాలలోనే కాకుండా సమాజ హితం కోసం పాటుపడే గొప్ప వ్యక్తి అని



కొనియాడారు. సేవా భావం కలిగిన వ్యక్తి చిరంజీవి అని కులమతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం సంతోషకరమన్నారు. సాధారణ నటుడు నుంచి స్టార్ హీరోగా ఎదిగిన ఆయన చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించి 25 ఏళ్లుగా ఎన్నో లక్షల మందికి రక్తదానాన్ని, ఐ బ్యాంకు ద్వారా అనేక వేల మందికి కంటి చూపు వచ్చేలా చేశారని అదేవిధంగా కరోనా సమయంలో ఆక్సిజన్ సిలిండర్లను సైతం సరఫరా చేసి సామాజిక సేవలో తనకు తనే సాటి అనినిరూపించుకున్నారన్నారు. జనసేన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీకి చిరంజీవి ఆశీస్సులు అండదండలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఆయన స్ఫూర్తితో పవన్ కళ్యాణ్ అవినీతి మచ్చలేని రాజకీయ నాయకుడిగా ఎదిగారన్నారు.ఆయన జన్మదినోత్సవాన్ని సామాజిక సేవా దినోత్సవంగా ప్రకటించాలని కోరారు. చిరంజీవి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు తిరుపతి అనూష, మల్లెపు విజయలక్ష్మి , తిరుపతి సురేష్,వేవిన నాగరాజు, రాయల పవన్ కుమార్, చింతలపూడి సత్యనారాయణ, కొమ్మూరి అరవింద్, గుండాల నాని, నరసింహ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## నానో ఎరువుల వినియోగంపై కెవి కండ్రికలో డ్రోన్ వర్క్‌షాపు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కుందావారి కండ్రిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆవరణలో ఇఫ్కో ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగంపై డ్రోన్ వర్క్‌షాపు శుక్రవారం జరిగింది. వ్యవసాయ సాగు ఖర్చులను తగ్గించేందుకు ప్రభుత్వం రైతులను నానో ఎరువుల వినియోగంపై ప్రోత్సహిస్తోంది. ఈ సందర్భంగా ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ రాజు మాట్లాడుతూ, పంటల సాగులో రసాయన ఎరువుల వినియోగాన్ని గణనీయంగా తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ ఎరువులకు ప్రత్యామ్నాయంగా నానో ఎరువులను వాడాలని రైతులను సూచించారు. ఈ విధానంలో రైతులకు పెట్టుబడి వ్యయం గణనీయంగా తగ్గడంతోపాటు దిగుబడి కూడా ఆశాజనకంగా ఉంటుందన్నారు. రైతులు ఈ ఏడాది నుంచి ఒక కట్ట యూరియాకు బదులుగా ఒక బాటిల్ నానో యూరియాను వాడాలని కోరారు. నానో యూరియాను పంటలపై ఏవిధంగా పిచికారీ చేయాలో డ్రోన్ ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా మేనేజర్ నంద కిశోర్ రెడ్డి, ఐలా అగ్రి అండ్ దక్షా డ్రోన్ ఎంటర్‌ప్రెన్యూర్స్, కెవి కండ్రిక సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని మహిళ దారుణ హత్య.



**వత్సవాయి ఆగస్టు 22 (వార్తప్రభ)**మండలం వత్సవాయి గ్రామంలో గుర్తుతెలియని మహిళ దారుణ హత్యకూ గురి అయంది.తెలంగాణ నుండి మద్యం కొనుగోలు చేసి తీసుకొచ్చి తాగినట్టు ఆనవాళ్లు మరియు ఇద్దరు మధ్య పెనుగులాట జరిగినట్లు బావి పరిసర ప్రాంతాల్లో గడ్డి చెదిరీనదని. బావి వద్ద మహిళ మెడలోని నల్లపూసల దండ ఆధారంతో ముస్లిం మహిళగా స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పక్క చేనులో ఉన్న రైతు తమ గేదలు బావి వద్దకు వెళ్లడం గమనించి గేదెలను తొలడం కొరకు వెళ్లిన రైతు బావిలో మృహప్రదేహాన్ని గమనించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతదేహాన్ని బయటకి తీయడం జరిగినది. స్థానికుల వివరం ప్రకారం ఆ మహిళ ఈ గ్రామానికి సంబంధించినది మహిళ కాదు అని వివరించారు. పోలీసులు కేసుని దర్యాప్తు చేస్తున్నారుపోస్టుమార్టం నిమిత్తం బాడిని జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## యాజమాన్య పద్ధతులతో వయ్యారి భామ నిర్మూలన

**జగ్గయ్యపేట ఆగస్టు 22 (వార్తప్రభ)** మండలంలోని డాక్టర్. కే. ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు నందు ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్. కె. అచ్చుతా రాజు అధ్యక్షతన వయ్యారిభామ వారోత్సవాలు ఆగస్టు 16 నుండి 22 వరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా తేది 22 న కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు నందు వయ్యారి భామ నిర్మూలనపై కే. వి. కే శాస్త్రవేత్తలకు సిబ్బందికి సేధ్య విభాగపు శాస్త్రవేత్త అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డా. పి. ఎన్. శివ ప్రసాద్ మాట్లాడుతూ ఈ కలుపు మొక్కను కాంగ్రెస్ గడ్డి, క్యారెట్ గడ్డి, నక్షత్రం గడ్డి మొక్కపొల్ల మొక్క తదితర పేర్లతో వయ్యారి భామను పిలుస్తారని చెప్పారు. ఈ మొక్క అమెరికా నుంచి దిగుమతి చేసుకున్న గోధుమలు ద్వారా భారత దేశంలో ప్రవేశించి పెను సమస్యగా మారిందని తెలిపారు. ఈ మొక్క మనుషులకు చర్మవ్యాధులు, ఊపిరితిత్తులు వ్యాధిని కలుగజేస్తుందన్నారు, అదేవిధంగా వివిధ రకాల పంటల్లో తెగుళ్ల వ్యాప్తికి దోహదపడుతుంది అన్నారు. ఈ మొక్కలను గుర్తించి పూతకు రాకముందే పీకి కాల్చివేయాలన్నా పంట వరుసల మధ్యలో ట్రాక్టర్ టిల్లర్ సంవత్సరంలో మూడు నుంచి నాలుగు సార్లు దున్నేసి భూమిలో కలిపేయాలని సూచించారు. అలాగే జై గో గ్రామ బైకోల రేట్ అనే పురుగులను వదిలి జీవ నియంత్రణ పద్ధతి ద్వారా కూడా నివారించవచ్చును తెలిపారు.



## అభివృద్ధికి హాలో దిశగా కొండపల్లి మున్సిపాలిటీ

- మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్
- రూ.43.45 లక్షలతో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.





**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. కొండపల్లి మున్సిపాలిటీలో హైస్కూలు వద్ద నుంచి ఎర్ర బ్రిడ్జి హైవే వరకు రూ.43.45 లక్షల 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన కొండపల్లి మున్సిపాలిటీలో మౌలిక వసతుల కల్పనకు తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వెల్లడించారు.ఎప్పటినుంచో ఈ రహదారి సమస్య అలానే ఉందన్నారు. ప్రజలు ఇక్కడ చాలా ఇబ్బందులు పడ్డారని, ఈ రోడ్డు నిర్మాణంతో అన్ని అవస్థలు తొలగిపోతాయన్నారు. సాధ్యమైనంత త్వరగా రహదారి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు.మున్సిపాలిటీ నూతన పాలకవర్గం కూడా కొండపల్లి పట్టణ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, నిత్యం వార్డుల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, జనసేన ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బోలియో శెట్టి శ్రీకాంత్, కొండపల్లి మున్సిపాలిటీ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్,ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల క్షేమమే ప్రధాన ధ్యేయంగా పాటుపడాలి

- నగరంలోని ఔట్ఫాల్ డ్రైన్స్ కి రైలింగ్స్ కచ్చితంగా ఉండాలి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రజల క్షేమమే ప్రధాన ధ్యేయమని, విజయవాడ నగరంలోని మేజర్ ఔటఫాల్ డ్రైన్స్ అన్నిటికీ ఖచ్చితంగా రైలింగ్స్ ను పెట్టాలని, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా వన్ టౌన్ కొత్తపేట, పంజా సెంట్రల్, డ్రైన్ వీధి, సుబ్బరామయ్య వీధి, గాంధీ హిల్, గవర్నర్పేట వెహికల్ డిపో, ప్రాంతాలని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఉన్న అన్ని మేజర్ ఔటఫాల్ డ్రైన్ లకు రైలింగ్ వేయాలని, నగరంలో ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకుండా చర్యలు వెంటనే తీసుకోవాలని. ఇప్పటికే నగరంలో మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్స్ కి రైలింగ్స్ పెట్టే పనులు మొదలైనప్పటికీ, పూర్తి స్థాయిలో పనులను పూర్తి చేయాలని, ముందు ప్రాధాన్యత వీటికి ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు. పాడైపోయిన గ్రేటింగ్స్ ఎప్పటికప్పుడు మరమ్మతులు చేస్తూ, నగరంలోని అన్ని గ్రేటింగ్స్ను ఎటువంటి మరమ్మతులు లేకుండా ఉండాలని అధికారులను ఆదేశించారు. వన్ టౌన్ గాంధీ హిల్ వద్ద ఎక్స్కలేటర్ ద్వారా జరుగుతున్న డీసిల్టింగ్ పనులను పరిశీలించారు, రైలింగ్స్ పెట్టేటప్పుడు డీసిల్టింగ్ పనులకు ఇబ్బంది లేకుండా వాటికి నాలా మ్యాన్ సరిపోయేంత దూరంలో ఒక గేటు ను అమరచాలని, అప్పుడు రైలింగ్స్ పెట్టిన డీసిల్టింగ్ పనులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉంటుందని అధికారులను ఆదేశించారు.గవర్నర్పేట వెహికల్ డిపో వెనకాల డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్లో పరిశీలించారు. పంపింగ్ కెపాసిటీ తక్కువ ఉండటం వల్ల ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని, దాన్ని పంపిం చేశా సామర్థ్యం పెంచాలని అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో పర్యవేక్షణ ఇంజనీర్ పి. సత్యనారాయణ, జోనల్ కమిషనర్ మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం

***ఏపీటీఎస్ ఎండి సూర్యతేజ***
***కె.బి.ఎన్ కాలేజీలో కోడ్ స్పార్క్***
***1000 మంది ప్రతినిధుల హాజరు***





**విజయవాడ పశ్చిమబీ ఆగస్టు 22: (వార్తా ప్రభ ప్రతినిధి)**అద్భుతమైన యువశక్తి కలిగిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో ప్రపంచ విజ్ఞాన కేంద్రంగా రూపుదిద్దుకోనుందని ఏపీ టెక్నాలజికల్ సర్వీస్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం సూర్య తేజ అన్నారు. కోడ్ స్పార్క్ 20 25 పేరుతో కేబీఎన్ కళాశాలలో జాతీయ స్థాయి హ్యాక్ తాన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా పాల్గొన్న సూర్య తేజ లాంఛనంగా హాక్ తాన్ ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అవసరం అన్నారు. అవకాశాలు అందిపుచ్చుకోవటం కాదని, అవకాశాలని తయారు చేసుకున్న వ్యక్తి విజేతగా నిలుస్తాడన్నారు. స్టార్టప్, ఇన్నోవేషన్ రంగాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలోని కోటి 30 లక్షల కుటుంబాల నుంచి పారిశ్రామికవేత్తలు తయారు కావాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఉద్యోగం పొందటానికన్న ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని యువతరానికి సూచించారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ తరపున త్వరలో హాక్ తాన్ నిర్వహిస్తామని, అందులో ఉత్తమంగా నిలిచిన యువతరానికి ఎటువంటి టెండర్ పిలవకుండానే నేరుగా కోటి రూపాయల వరకు పెట్టుబడి పెట్టి స్టార్టప్ లను ప్రోత్సహిస్తామని చెప్పారు. ఋషికొండలో స్టార్టప్ హబ్ ఏర్పాటు చేశామని, ప్రతి విద్యార్థి దానిని సందర్శించాలని కోరారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా పారిశ్రామికవేత్తలుగా యువతరం ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలా చేయూతనిస్తోందని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో ఏపీ టీఎస్ మరింత సమర్థంగా పనిచేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తుందన్నారు. ఏపీ ఇన్నోవేషన్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ ఆలోచనలను ఆచరణలోకి తీసుకువచ్చి, సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు సూచించే దిశగా స్టార్ టాప్ లను ఏర్పాటు చేయాలని విద్యార్థులకు సూచించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ జి కృష్ణవేణి మాట్లాడుతూ ఛత్తీస్ ఘడ్, ఢిల్లీ, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 350 కి పైగా బృందాలు హ్యాక్తాన్ లో పాల్గొన్నట్లు చెప్పారు. బెస్ట్ కోడింగ్ చేసిన విద్యార్థులకు తమ కళాశాల ఐ హబ్ ద్వారా చేయూత అందించి, వారు స్టార్టప్ ప్రారంభించేందుకు అన్ని విధాలుగా సహకరిస్తామని చెప్పారు. సెక్రటరీ డాక్టర్ టి శ్రీనివాసు మాట్లాడుతూ 21వ శతాబ్దపు ప్రతినిధులుగా విద్యార్థులను తయారు చేసేందుకు తమ కళాశాల పక్షాన సాంకేతికంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కంప్యూటర్ విభాగాధిపతి రవీంద్ర, హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, డాక్టర్ కె. రామకృష్ణ, పి ఎల్ రమేష్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ షమీం తదితరులు పాల్గొన్నారు.

## కాచవరం కాలువ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆదేశాలు



**జగ్గయ్యపేట ఆగస్టు 22 (వార్తప్రభ)** నియోజకవర్గం కాచవరం కాలువ చివరలోని ఆయుకట్టు భూములు అయిన త్రిపురవరం మరియు అన్నవరం ఎక్స్టెన్షన్ ప్రాంతాలకు నీటి లభ్యత సరిగా లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం గమనించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయుకట్టు భూములకు సరిపడా నీరు చేరడానికి అక్విడక్ట్ మరియు కాలువ లైనింగ్ పనులు చేపట్టడం అత్యవసరమని, అందుకోసం టెక్నికల్ సిబ్బందిని అంచనాలు సిద్ధం చేయమని సూచించినట్లు తెలిపారు. రైతుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులను త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాచవరం కెనాల్ చైర్మన్ కానూరి కిషోర్, కొల్లి మార్షల్ స్టాలిన్, దోగుపర్తి విష్ణు, కీత శ్రీను, భద్రం తదితరులు పాల్గొన్నారు.

## సుందరయ్య కరకట్ట గండి పూడ్చివేత



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22 (వార్తా ప్రభ ప్రతినిధి):** ఇబ్రహీంపట్నం ఖాజీమాన్యం వెంబడి సుందరయ్య కరకట్టకు పడిన గండిని శు క్రవారం పూడ్చి వేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుందరయ్య కరకట్టకు గండిపడింది. ట్రాక్టర్ల ద్వారా మట్టి తోలించి గండిని పూడ్చివేయించారు. ఈ పనులను మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, 15వ వార్డు కౌన్సిలర్ యు.గోపాలరావు పర్యవేక్షించారు.

**సైడు కాలువ పూడికతీత** స్థానిక ఆంజనేయ టవర్స్ హొండా షోరూం వద్ద గోడ కూలి సైడు కాలువలో పడిపోయింది. గోడను తొలగించి సైడు కాలువ పూడిక తీత పనులను పారిశుధ్య కార్మికులతో చేయించారు. కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధితులకు ఎల్.ఓ.సి అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటిశ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేసిన బీజేపీ అధికార ప్రతినిధి ఆర్ డీ విల్సన్ , ఎన్టీఆర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడు నున్న కృష్ణ లు ఎల్ ఓ సి లు అందించారు.56 వ డివిజన్ , పాత రాజా రాజేశ్వరి పేట కు చెందిన సగినాల నాగలక్ష్మికి మంజూరైన రూ 4 లక్షల 20 వేల ఎల్ .ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. పాత రాజరాజేశ్వరి పేట కు చెందిన సగినాల నాగలక్ష్మి మగ శిశువుకు జన్మనిచ్చింది. శిశువు అనారోగ్యానికి గురవటంతో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు.. శిశువు కి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో 56 వ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నున్న కృష్ణ ఎల్ ఓ సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.. మంజూరైన రూ 4 లక్షల 20 వేల ఎల్ ఓ సీ ను బీజేపీ అధికార ప్రతినిధి ఆర్ డీ విల్సన్, కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , నున్న కృష్ణ బాధితురాలి భర్తకు అందజేశారు త్వరితగతిన ఎల్ .ఓ. సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రి లో పండ్లు, బ్రెడ్ పంపిణీ.



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 22( వార్త ప్రభ )** పద్మ భూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70 వ పుట్టినరోజు సందర్బంగా చిరంజీవి యువత వైస్ ప్రెసిడెంట్ దుడ్ల వినయ్ ఆధ్వర్యంలో పెను గంచిప్రోలు గవర్నమెంట్ హాస్పిటల్ లో శు క్రవారం గర్భిణీ మహిళలకు వృద్ధులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డాక్టర్ నాగరాణి . తునికి పాటి శివ, గోపాలరావు, గోపాలకృష్ణ, అభి,. గోపి, శరబంది ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# నేరచరితులకు చట్ట సభల్లో అనర్హత

**(సి.హెచ్. ప్రతాప్)**

ఇప్పటి రాజకీయ పరిస్థితులు ప్రజాస్వామ్య విలువలపై ఆందోళన కలిగిస్తున్నాయి. నిజాయితీ, ఆదర్శం వంటి మాటలు కేవలం పుస్తకాలలోనే మిగిలిపోతున్నాయి. చట్టసభల్లో కొందరి ప్రవర్తనను చూస్తే, "వీరే ప్రజా ప్రతినిధులా?" అనే ప్రశ్న కలుగుతోంది. ప్రజాస్వామ్యాన్ని బలపరిచే బాధ్యత ప్రజాప్రతినిధులదే అయినా, నేర చరిత్ర కలిగిన వ్యక్తుల రాజకీయ ప్రవేశం ఆందోళనకర ధోరణిగా మారింది. భారత రాజకీయాల్లో నేరం కొత్తది కాదు. కానీ గత రెండు దశాబ్దాల్లో ఇది గణనీయంగా పెరిగింది. 2004లో లోక్‌సభలో 24% మంది ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉండగా, 2009లో అది 30%కి పెరిగింది. 2024లో మాత్రం ఇది 44%కి చేరి, 242 మంది సభ్యులపై కేసులు నమోదయ్యాయి. వారిలో 172 మందిపై హత్య, మానభంగం, దోపిడీ వంటి తీవ్రమైన అభియోగాలున్నాయి. పార్టీల స్వార్థ రాజకీయాలు, గెలుపు అవకాశాలు ఉన్న అభ్యర్థులకే ప్రాధాన్యం ఇవ్వడం ప్రధాన కారణం. ఈ సమస్యను గమనించిన సుప్రీంకోర్టు 2020లో కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. నేరచరిత్ర కలిగిన అభ్యర్థుల వివరాలను పార్టీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా, పత్రికలలో ప్రచురించాలని, అలాగే నేరారోపణలేని అభ్యర్థిని ఎందుకు ఎంపిక చేయలేకపోయారో స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించింది. కానీ పార్టీలు ఈ మార్గదర్శకాలను సరిగా అమలు చేయడం లేదు. సీఎస్‌డీఎస్ నివేదిక ప్రకారం, 65% ఓటర్లు ఇప్పటికీ అభ్యర్థిని కాకుండా పార్టీని చూసి ఓటేస్తున్నారు. అందువల్ల ప్రజల్లోనూ అవగాహన మార్పు అవసరం. మరోవైపు, నేరారోపితులపై విచారణలు సంవత్సరాల తరబడి సాగుతూ శిక్ష ఆలస్యమవుతోంది. దీన్ని నివారించేందుకు ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేసి, కేసులను 6 నెలల్లో పూర్తి చేయాలి. కింది స్థాయి న్యాయస్థానాల్లోనే నేరం రుజువైతే, ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధించే చట్టాలను ప్రవేశపెట్టాలి. ప్రజల్లో అవగాహన పెంపు కూడా అత్యవసరం. అభ్యర్థుల నేరచరిత్ర వివరాలను ఓటర్లు గౌరవంగా పరిగణించాలి. మీడియా, పౌరసంఘాలు ఈ అంశంపై నిరంతరం చైతన్యం కలిగించాలి. ప్రజాస్వామ్యం బలపడటానికి నైతికతే పునాది. నేరం, అధికారం కలిసిపోయే ప్రమాదాన్ని అరికట్టాలంటే ం పార్టీలు, న్యాయవ్యవస్థ, ఎన్నికల సంఘం, ప్రజలు అన్నివర్గాలు సమైక్యంగా కృషి చేయాలి. అప్పుడు మాత్రమే విలువలతో కూడిన పాలన సాధ్యమవుతుంది.

# ఆయిల్ పామ్ లో అంతర పంటలు సాగు కు ప్రభుత్వం రాయితీ అందిస్తుంది -పి.బాలాజీ కుమార్

**పతంజలి ఫుడ్స్ సంస్థ ద్వారా మొక్కలను రైతులు ఉచితంగా పొందవచ్చు**

**పుల్లూరు లో ప్రత్యేక ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రక్రియ ప్రారంభం**



**మైలవరం:ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆయిల్ పామ్ లో అంతర పంటలు సాగు కు ప్రభుత్వం రాయితీ అందిస్తుందని జిల్లా ఉద్యాన అధికారిపి.బాలాజీ కుమార్ వెల్లడించా రు. మైలవరం మండలంలోని పుల్లూరు గ్రామం లో ఉద్యాన శాఖ మరియు పతంజలి ఫుడ్స్ సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో కొనిదేన భార్గవ్ కుమార్ పొలం నందు ప్రత్యేక ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉద్యాన అధికారి పి. బాలాజీ కుమార్ మాట్లాడుతూ ఆయిల్ పాం తోటల కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు పతంజలి ఫుడ్స్ సంస్థ ద్వారా మొక్కలు ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.అలాగే సాగు ఖర్చుల నిమిత్తం ఒక హెక్టార్ కి నాలుగు సంవత్సరాల మీద రూ. 21,000 లు రాయితీ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఆయిల్ పామ్ లో అంతర పంటలు సాగు నిమిత్తం కూడా సంవత్సరానికి ఒక హెక్టార్ కి రూ. 5250 రాయితీ ఉందన్నారు. జిల్లా సూక్ష్మ సేద్య అధికారి పి.ఎం. సుభాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ సేద్య పథకం కింద రాయితీపై డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లను రైతులు ఏర్పాటు చేసుకొని నాణ్యమైన అధిక దిగుబడులను సాధించాలని అన్నారు. ఉద్యాన అధికారి సోహైల్ అహ్మద్ మరియు ప్లాంటేషన్ మేనేజర్ శరత్ ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలను రైతులకు వివరించారు. ఔత్సాహిక రైతులు మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు సంప్రదించగలరని కోరారు.ఈ కార్యక్రమంలో పతంజలి ఫుడ్ సంస్థ యాజమాన్యం, గ్రామ ఉద్యాన సహాయకులు నాగ సురేంద్ర, శేషు, పుల్లూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల ఆరోగ్య సంరక్షణ క్రియాశీలక పనిచేస్తున్న బి.బి.ఏ.కు అభినందనలు.

**ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్**




**విజయవాడ లీగల్, ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెంటిని సిటీ హాస్పిటల్ వారిచే మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. ఈ మెడికల్ క్యాంపు నందు గుండె వైద్య నిపుణులు డాక్టర్ నరాల శెట్టి అనిల్ మరియు ఊపిరితిత్తుల వ్యాధుల వైద్యులు డాక్టర్ ఎన్.వి శివప్రసాద్ రెడ్డి చే ఉచిత గుండె మరియు ఊపిరితిత్తుల వ్యాధులపై అవగాహనా సదస్సు మరియు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన సదస్సులో డాక్టర్ నరాల శెట్టి అనిల్ మాట్లాడుతూ ఇప్పుడున్న జీవన శైలిలో ప్రతి ఒక్కరూ ఒత్తిడికి ఆందోళనకి గురవుతున్నారని వ్యాయామం యోగ మంచి ఆహారపు అలవాట్లు తదితరాలతో ఒత్తిడిని ఆందోళనని తగ్గించుకోవాలని లేదంటే గుండె జబ్బులు ఎక్కువగా వచ్చే ప్రమాదాలు ఉన్నాయని సూచించారు. ఊపిరితిత్తుల వైద్యులు డాక్టర్ ఎన్.వి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న ఆధునీకరణ జీవనాలల్లో కాలుష్యం ఎక్కువగా పెరిగిపోతుందని వీలైనంతవరకు కాలుష్యానికి, దూరంగా ఉండాలని, వీటి వలననే ఊపిరితిత్తుల సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని నివారించే ప్రయత్నాలు చేయాలని చెట్లను ఎక్కువగా పెంచాలని ధూమపానానికి దూరంగా ఉండాలని ప్రాణాయామం లాంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ మెడికల్ క్యాంప్ ని ఏర్పాటు చేసిన బెజవాడ బార్ ప్రెసిడెంట్ ఏకే బాషా మాట్లాడుతూ ఈమధ్య కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా న్యాయవాదుల్లో చాలామంది హార్ట్ ఎటాక్ లతో చనిపోతున్నారని, ఆరోగ్యం పట్ల సరైన అవగాహన జాగ్రత్త లేకపోవడం వల్లే ఇలా జరుగుతుందని మేము కోరిన వెంటనే సెంటినీ హాస్పిటల్ వారు మా బెజవాడ బార్ కి వచ్చి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సుమారు 173 మంది న్యాయవాదులకు వైద్య పరీక్షలు నిర్వహించి గుండె మరియు ఊపిరితిత్తులపై అవగాహనను కల్పించి ముందస్తు జాగ్రత్తలు ఆరోగ్య సూత్రాలు తెలిపినందుకు సెంటినీ సిటీ హాస్పిటల్ వారికి మా బెజవాడ బార్ తరుపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరానికి హాజరైన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులకు ఉండే ఒత్తిడిని తగ్గించుకోవాలని తరచూ వైద్య పరీక్షలు చేయించుకుంటూ ఉండాలని ప్రశాంతమైన ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగించాలని ముందు జాగ్రత్తలతో వ్యాధులను చాలావరకు నివారించవచ్చు అని ఈ విధంగా న్యాయవాదులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి న్యాయవాదుల వెల్ఫేర్ని కాంక్షిస్తున్న బెజవాడ బార్ గవర్నింగ్ బాడీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి జనరల్ సెక్రెటరీ కె.వి.రంగారావు , వైస్ ప్రెసిడెంట్ పిల్లా శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శి కుమారి కె అనురాధ మరియు పలువురు సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## స్టేడియంలో మెరుగైన వసతులను పెంచండి

- ప్రమాదకరంగా ఉన్న రూములను సీజ్ చేయండి
- విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం ఆదేశాలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** నగరపాలక సంస్థ స్టేడియంలో వసతులను పెంచాలని, పాతవి పాడైపోయిన ప్రమాదకరమైన బిల్డింగ్లను, రూములను సీజ్ చేయాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బందర్ రోడ్డు లో గల దండమూడి రాజగోపాలరావు స్టేడియంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్టేడియంలో ఆడుకునేందుకు వచ్చేవారికోసం మరింత వసతుల్ని పెంచాలని, స్కేటింగ్ రింక్ ను అభివృద్ధి చేయాలని, పాతవి, పాడైపోయి, ప్రమాదకరమైన రూములను సీజ్ వేయాలని అన్నారు. అంతే కాకుండా అక్కడ ప్రమాదకరమైన మూడు రూములను గుర్తించారు. అందులో ఒక రూము ను సీజ్ చేశారు. మిగితా రెండు రూములను సీజ్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఇంజనీర్లు స్ట్రక్చరల్స్ స్టెబిలిటీ చూసి, వాటిపై సరైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్టేడియం ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎస్టేట్ ఆఫీసర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఏ.శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ సామ్రాజ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఇంద్రకీలాద్రిపై ఘనంగా ఐదవ శ్రావణ శుక్రవారం వేడుకలు





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ, ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో ఐదవ మరియు చివరి శ్రావణ శుక్రవారం వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా జరిగాయి. ఈ పవిత్రమైన రోజున అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు , సామూహిక ఉచిత కుంకుమార్చనలు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం ఐదవ,చివరి శ్రావణ శుక్రవారం కావటంతో వేల మంది భక్తులు, ముఖ్యంగా మహిళలు, అమ్మవారి దర్శనార్థం తరలివచ్చారు. ప్రత్యేక కుంకుమార్చనలు: రెండు బ్యాచ్‌లలో నిర్వహణశ్రావణ మాసం చివరి శుక్రవారం కావడంతో, అత్యధిక సంఖ్యలో భక్తులు కుంకుమార్చనలో పాల్గొనేందుకు ఆసక్తి చూపారు. ఈ సందర్భంగా, దేవస్థానం రెండు ప్రత్యేక బ్యాచ్‌లలో కుంకుమార్చనలు నిర్వహించింది. మొదటి బ్యాచ్ ఉదయం 7 గంటల నుండి 9 గంటల వరకు, రెండవ బ్యాచ్ ఉదయం 10 గంటల నుండి 11:30 గంటల వరకు జరిగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు.

**ఈఓ శ్రీ శీనానాయక్ పర్యవేక్షణ** ఈ వేడుకల పర్యవేక్షణ బాధ్యతలను దేవస్థానం కార్యనిర్వాహణాధికారి (ఈఓ) వి.కె. శీనానాయక్ ఐదవ మరియు చివరి శ్రావణ శుక్రవారం దగ్గరండి చూసుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా రద్దీని నియంత్రించడం, వసతులు కల్పించడం వంటి ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. అమ్మవారి దర్శనం కోసం వేచి ఉన్న భక్తులకు తాగునీరు మరియు ఇతర సౌకర్యాలు కల్పించేలా సూచనలు చేశారు.

**ప్రసాద వితరణ** దర్శనానంతరం పత్యేక క్యూ మార్గంలో 16 గంటలు పాటు భక్తులకు ఉచిత ప్రసాదం మరియు నిరంతర అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు కూడా నిర్వహించారు. శ్రావణ మాసంలో ముఖ్యంగా శుక్రవారాల్లో, అమ్మవారి దర్శనం వలన సౌభాగ్యం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. ఈ ప్రత్యేక కుంకుమార్చనలలో పాల్గొనడం ద్వారా వివాహంలో ఆలస్యం, ఉద్యోగ ప్రాప్తి, సంతాన భాగ్యం, మరియు మంచి ఆరోగ్యం వంటి కోరికలు నెరవేరుతాయని నమ్మకం.

## పాత శివాలయం లో శుక్రవారం ప్రత్యేక పూజలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిశ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం,పాత శివాలయం విజయవాడ లో ద్వాపర యుగంలో శ్రీ ధర్మరాజు వారిచే ప్రతిష్టి%శీ%పబడిన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, పాత శివాలయం శ్రీ విశ్వావసు నామ సంవత్సర శ్రావణ బహుళ చతుర్దశి , శ్రావణ మాసం 5 వ శుక్రవారం(ఆఖరి శుక్రవారం) సందర్భముగా 258 ముత్తైదువులచే ఉచితసామూహిక వరలక్ష్మివ్రతం లో భాగముగా అమ్మవారి పసుపు, కుంకుమ, గాజులు, రూపు, చీర, జాకెట్ ముక్కలు, పూజ సామాగ్రి సమర్పించారు. 258 ముత్తైదువులచే ఉచితసామూహిక వరలక్ష్మివ్రతం కుంకుమ పూజ, శ్రీ భ్రమరాంబ అమ్మవారికి ఈరోజు వరలక్ష్మి అమ్మవారి అలంకారం మరియు విశేష పుష్పాలంకరణ, పంచహారతులు, ఉభయదాతలకు మంత్ర పుష్పాలు, ఆశీర్వచనం కార్యక్రమాములు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ జరిగినవి. దేవస్థాన కార్యనిర్వహణాధికారి నటరాజన్ షణ్ముగం, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ బొమ్ము మధు సమక్షమున ఆలయ అర్చకులు రాచకొండ నాగరాజుశర్మ , అభిషేకపండిత్ కొత్తపల్లి సాయి కృష్ణ శర్మ , సహాయక నాదెళ్ళ లక్ష్మి రాఘవేంద్ర శర్మ , ఆలయ సిబ్బంది వారి అధ్వర్యంలో జరిగాయి.

## దసరా శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా చేయబోవు ఏర్పాట్లను పరిశీలించిన నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ. ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర పోలీస్, దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఇంజనీరింగ్ అదికారులతో కలిసి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పరిశీలించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రశాంతమైనవాతావరణంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భక్తులు అందరూ ఆనందోత్సవాలతో శాంతి భద్రతల మధ్య ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయబోవు భద్రతా ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు సలహాలు అందించారు. ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ , ఇతర పోలీస్ అధికారులతో కలిసి అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు కోసం మునిసిపల్ ఆఫీస్ వద్ద మరియు హెడ్ వాటర్ వర్క్స్ వద్ద ఏర్పాటు చేయు హోల్డింగ్ ఏరియాలను పరిశీలించి ఏవిధంగా బారిగేటింగ్ చెయ్యాలి భక్తులు లోనికి వెళ్ళడానికి బయటకు రావడానికి ఏర్పాటు చేయు మార్గాల గురించి టెంపుల్ ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడి వారికి తగు సూచనలు చేశారు. అదేవిధంగా రైల్వే స్టేషన్, బస్ స్టాండ్ పరిసరాలు, పద్మావతి ఘాట్, సీతమ్మ వారి స్నాన ఘాట్, భవాని, పున్నమి ఘాట్లను, వినాయకుడి గుడి వద్ద నుండి అమ్మవారి టెంపుల్ వరకు భక్తుల దర్శన నిమిత్తం రావడానికి ఏర్పాటు చేసిన క్యూలైన్లను, అదేవిధంగా దర్శనం అనంతరం భక్తులు వెళ్ళు మార్గాలను పరిశీలించి, ఎక్కడా ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని టెంపుల్ ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు అందించారు. అదేవిధంగా క్యూ లైన్లు, ఘాట్లు , పార్కింగ్ ప్రదేశాలు, ప్రసాదం కౌంటర్లు మరియు ఇతర ప్రదేశాలలో ఏర్పాటు చేసిన భద్రత ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు తగు సూచనలను మరియు సలహాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు తో పాటు పశ్చిమ జోన్ ఇన్ ఛార్జ్ డి.సి.పి. జి.రామకృష్ణ , ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు,శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థాన ఇంజనీరింగ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మనస్తాపం తో వ్యక్తి ఆత్మహత్య

**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 22(వార్తా ప్రభ ప్రతినిధి):**ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో రోడ్డులో నివాసం ఉండే బత్తుల దుర్గారావు తండ్రి వెంకటేశ్వర్లు(50) మనస్థాపనతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. గురువారం రాత్రి పవిత్ర సంగమం రోడ్ లో చెట్టుకు లుంగీ తో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆత్మహత్యకు కుటుంబ కలహాల కారణమని తెలుస్తోంది. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఎల్ ఓ సీ అందజేత



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 22 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్ )ను శుక్రవారం భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో జనసేన పార్టీ 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష, జనసేన ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ తిరుపతి సురేష్,కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు. 42 వ డివిజన్, భవానిపురం ప్రాంతానికి చెందిన గుర్రాల పార్వతి (68) ఊపిరితిత్తుల సమస్య తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎల్ .ఓ. సీ కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.. మంజూరైన రూ 2 లక్షల 95 వేల ఎల్. ఓ. సీ ను బాధితురాలు తనయుడు విజయ శేఖర్ కు ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. త్వరితగతిన ఎల్. ఓ సీ .ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు నున్న కృష్ణ, కృత్తివెంటి రామారావు, షర్మిల,సుజనా మిత్రా కోఆర్డినేటర్ సప్పా శ్రీనివాస్ , కొల్లి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం కు 10.వేల116 / రూ.విరాళం



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 22( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం, జరుగు అన్నదానం కుబాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, కొత్తపేట గ్రామ వాస్తవ్యులు వడల శెట్టి గోపికృష్ణ, తేజస్విని దంపతులు అమ్మవారి నిత్య అన్నదాన పథకమునకు 10,116 రూపాయలు విరాళముగా ఆలయ ధర్మకర్తలు బెజవాడ శ్రీనివాసరావు, పాలాది వెంకటరమణ లకు అందజేశారు.వారికి ఆలయ ఇన్స్పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్, తుంగ శశికపూర్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు, తీర్థ ప్రసాదములు అందచేశారు.

## 16 మంది గీత కార్మికుల లైసెన్సులు మంజూరు



**పెనుగంచిప్రోలు, ఆగస్టు 22( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు గీత కార్మికుల సహకార సంఘం ద్వారా 16 మంది గీత కార్మికుల కు లై సెన్స్ లు మంజూరు అయి నట్లు సంఘ అధ్యక్షులు మరికంటి నాగేశ్వర రావు తెలిపారు ,ఈ సందర్భంగా లై సెన్స్ ల మంజూరు కు కృషి చేసిన పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల. సీతారామయ్యకి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘు రామ్ కీ జగ్గయ్యపేట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ రామ్ రాజగోపాల్ తాతయ్య కి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొత్తపల్ల, సతీష్ కుమార్ కీ తెలుగుదేశం పార్టీ నాయకులు లగడపాటి ప్రవీణ్, కీ మాదినేని వెంకట్రావు కీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## మెగాస్టార్ చిరంజీవి జన్మ దిన వేడుకల్లో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు...



**కూకట్ పల్లి , ఆగస్ట్ 22(వార్తాప్రభ):**మెగాస్టార్ చిరంజీవి 70'వ పుట్టినరోజు సందర్భంగా కెపిహెచ్బి రమ్య గ్రౌండ్ లో కూకట్‌పల్లి మెగా అభిమానులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అభిమానుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెగా అభిమానులు వడ్డేపల్లి రాజేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం అభిమానుల కోరిక మేరకు ఆయన కేక్ కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ,"చిరంజీవి తెలుగు సినీ పరిశ్రమలో లెజెండరీ హీరో మాత్రమే కాకుండా, కోట్లాది మంది అభిమానుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు అన్నారు. ఆయన సినిమాల ద్వారా సమాజానికి అందించిన సందేశాలు, సేవా కార్యక్రమాలు, ప్రజల పట్ల చూపే మమకారం అందరికీ ఆదర్శం హనీ కొనియాడారు. చిరంజీవి అష్టఆరోగ్యాలతో కలకాలం ఆనందంగా ఉండాలని మనసారా కోరుకుంటున్నానని వడ్డేపల్లి రాజేశ్వరరావు తెలియజేశారు.

# రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి,ప్రజలంతా అభివృద్ధి, సంక్షేమ, ఫలాలు

## -ఎంతో సంతోషంగా ఆనందంగా జీవిస్తున్నారు - మంత్రి పార్థసారధి



**చాట్రాయి/ నూజివీడు,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి,ప్రజలంతా అభివృద్ధి, సంక్షేమ, ఫలాలు అందుకొంటూ ఎంతో సంతోషంగా ఆనందంగా జీవిస్తున్నారని,మంత్రివర్యులు పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమం, వైపు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పయనింపచేస్తున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. చాట్రాయి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి పార్థసారధి పాల్గొన్నారు. ముందుగా చాట్రాయి గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం బ్యాంకు ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పార్థసారథి మాట్లాడుతూ గత ప్రభుత్వం చేతకానితనంతో రాష్ట్రంలో అభివృద్ధిని అధోగతిపాలు చేసిందని 10 లక్షల కోట్ల అప్పులతో రాష్ట్రాన్ని నాశనం చేసిందన్నారు. కార్యదక్షత, నిబద్ధత, అభివృద్ధి దార్శనికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో మళ్ళీ అభివృద్ధి పరుగులు పెడుతున్నదన్నారు. రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని, ఇప్పటికే పెట్టుబడిదారులు ముఖ్యమంత్రి మీద నమ్మకంతో 8 లక్షల కోట్ల రూపాయలను పెట్టుబడులుగా రాష్ట్రానికి అందించి పరిశ్రమలు ఏర్పాటుచేశారని, రాష్ట్రంలోని 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదన్నారు. సంక్షేమంలో గత ప్రభుత్వం కన్నా తమ ఎక్కువ చేసిందని, గత ప్రభుత్వం పెన్షన్ గా సంవత్సరానికి 27 వేలు, అమ్మఒడి 15 వేలు, చేయూత 18 వేలు మొత్తం సంవత్సరానికి 69 వేల రూపాయలు అందిస్తే, తమ ప్రభుత్వం పెన్షన్, బకాయిలు 51 వేలు, తల్లికి వందనం సగటున ఇద్దరు పిల్లలకు 30 వేలు, ఉచిత గ్యాస్ 3వేలు, అన్నదాత సుఖీభవ కింద 20 వేలు, మత్స్యకారులకు 20 వేలు, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళకు ఉచిత బసు ప్రయాణం,తదితర సంక్షేమ కార్యక్రమాలతో సంవత్సరానికి లక్ష రూపాయలకు పైగా ఒక్కొక్క కుటుంబానికి అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులు, 4, 500 కోట్ల రూపాయలతో గ్రామంలో సిసి రోడ్లు వేశామని, అయినప్పటికీ ఇంకా చేయవలసి ఉందన్నారు. సహకార సంఘాలు రుణ అర్హత కార్డులు కలిగిన కౌలు రైతులకు పంట రుణాలు అందించాలని, అదేవిధంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు వ్యవసాయ అనుబంధ రంగాలైన ఉద్యానవన పంటలు, మత్స్యకారులు, పాడిపశువుల రైతులకు రుణాలను అందించాలని, అదేవిధంగా చేతివృత్తుల వారికి వారి కుటుంబాల అభివృద్ధికి ఉపాధి అవకాశాలకు రుణాలు అందించాలని మంత్రి కోరారు. సహకార రంగంలో పారదర్శకత పెరిగిందని, అన్ని సహకార సంఘాలు, సహకార బ్యాంకులలో పూర్తి కంప్యూటరైజేషన్ చేయడమైందన్నారు. గతంలో రైతులకు రుణాల మంజూరుకు ఎంతో సమయం పట్టేదని, కానీ పత్రాలు అన్ని సక్రమంగా సమర్పించిన రైతులకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలలో 10 నిమిసాల్లోగా రుణాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు,కృష్ణ జిల్లా కే, డి, సి, సి. బ్యాంకు చైర్మన్,మాజీ మంత్రి,ఎన్,రఘురాం,సొసైటీ చైర్మన్,టి, రాంబాబు, అప్కాబ్ చైర్మన్ మరియు ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి,వీరాంజనేయులు, కూటమి నాయకులు కార్యకర్తలు,స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# గుడివాడ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు





**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్లో జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిందాబాద్ మెగాస్టార్ నినాదాలతో నెహ్రూ చౌక్ ప్రాంగణమంతా మారుమ్రోగిపోయింది. అభిమానుల నినాదాలు మధ్య జనసేన నేతలతో కలిసి ఇంచార్జి బూరగడ్డ శ్రీకాంత్ చిరంజీవి పుట్టినరోజు కేక్ కట్ చేసి అభిమానులకు శుభాకాంక్షలు చెప్పారు. గుడివాడ చలనచిత్ర రంగానికి మకుటం లేని మహారాజైన చిరంజీవి భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు సుభిక్షంగా ఉండాలని శ్రీకాంత్ ఆకాంక్షించారు. చిరంజీవి చూపిన మార్గంలో పయనిస్తూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి, పనిచేస్తూ ప్రజల శ్రేయస్సుకు సేవా కార్యక్రమాలను తామంతా నిర్వహిస్తున్నట్లు శ్రీకాంత్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, ఉపాధ్యక్షుడు వేమూరి త్రినాథ్, బోయిన చంటి, బిజెపి జిల్లా కార్యదర్శి అంగడాల సతీష్, పలువురు కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో చిరంజీవి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**లింగవరం మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** గుడివాడ టౌన్ వైడ్ మరియు లింగవరం మెగాస్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలను జగన్నాధపురం లోని కరుణ పీఠంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టి హరికుమార్ యాదవ్, టిడిపి సీనియర్ నాయకులు మందపాటి గోపాలస్వామి లు పాల్గొని కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు మరియు పౌష్టికాహారం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జాజుల తాతారావు, మాజీ సైనికులు కంచర్ల పాపారావు, కేసంశెట్టి అజయ్ కుమార్, ఫేమస్ టైలర్ ప్రొప్రైటర్ బత్తుల వెంకట ప్రసాద్, అత్తులూరి బాలాజీ, నల్లం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణాశిబి రానికి ఎంపికైన ఆదిత్య డిగ్రీ విద్యార్థులు

## -శిబిరానికి ఎంపికైన వై ఆర్ సి వింగ్ విద్యార్థులను అభినందించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు



**కాకినాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ కలర్స్ వింగ్ వాలంటీర్లు జాతీయ స్థాయి యూత్ రెడ్ క్రాస్ శిక్షణా శిబిరానికి ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్ నాయుడు తెలిపారు. రెడ్ క్రాస్ సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ స్థాయి శిక్షణ శిబిరానికి ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాస్ రింగ్ విద్యార్థులు ఎంపికయ్యారు. యూత్ రెడ్ క్రాస్ జాతీయ స్థాయి శిక్షణా శిబిరం ఈనెల 22వ తేదీ నుండి28 వ తేదీ వరకు హర్యానా రాష్ట్రంలో గల కురుక్షేత్రలో జరుగుతుంది. ఈ శిబిరానికి ఆదిత్య డిగ్రీ కళాశాల యూత్ రెడ్ క్రాసింగ్ విద్యార్థులు ఎం రాహుల్ కుమార్, వి సంతోష్ కుమార్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ కాకినాడ రెడ్ క్రాస్ సంస్థ నిర్వహిస్తున్న విభిన్నమైన ప్రత్యేక కార్యక్రమాల గురించి జాతీయ స్థాయి సమావేశంలో మాట్లాడేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు తెలిపారు. తమ విద్యార్థులను ఎంపిక చేసినందుకు ఐ ఆర్ సి ఎస్ రాష్ట్ర చైర్మన్ వై డి.రామారావుకు, కాకినాడ ఐ ఆర్ సి ఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.విద్యార్థులు శిక్షణ కాలంలో విషయాలు నేర్చుకుని తదుపరి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. శిక్షణకు ఎంపికైన యూత్ రెడ్ క్రాస్ వింగ్ విద్యార్థులను ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఐ ఆర్ సి ఎస్ నోడల్ ఆఫీసర్ టీ.తేజేశ్వరరావు, డి. అశ్విని అభినందించారు.

# గుడివాడలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అవిర్భావ దినోత్సవ వేడుకలు





**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** శుక్రవారం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవం (22వ సం॥రము) వేడుకలు గుడివాడ శాఖ అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి ఆధ్వర్యంలో రంగ రంగ వైభవంగా నిర్వహించారు. తమ ఆఫీసులో 50, 60 మంది మంది సమక్షంలో మానవతా వర్ధిల్లాలి అనే నినాదాలు నినదించుచుండగా.. కేక్ ను ఉమ్మడి కృష్ణాజిల్లా పర్యావరణ కమిటీ చైర్మను దండమూడి జయలక్ష్మి కట్ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ సంస్థ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. అలాగే పర్యావరణం మీద జయలక్ష్మి వివరించగా.. ఉమ్మడి కృష్ణాజిల్లా మానవతా సంస్థ కోశాధికారి అన్నపురెడ్డి గోపి రెడ్డి, చైర్మన్ వేణుగోపాల్ రావు, తిరుపతయ్య, దుడ్డు చిన్న వెంకటేశ్వరరావులు ప్రసంగించడం జరిగింది. తరువాత సంస్థ సభ్యులందరూ ర్యాలీగా బయలుదేరి నినాదాలతో ముఖ్యముగా మానవతా సంస్థ మానవత్వం వర్ధిల్లాలని రక్తదానం చేయాలని నేత్రదానం చేయాలని, మానవసేవే మాధవసేవ అని ప్లాస్టిక్ నిరోధించాలని, ప్రపంచ శాంతి రావాలని శాంతి ర్యాలీ ఆఫీస్ నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు నిర్వహించారు. మధ్యలో మానవహారం ఏర్పడి శాంతి ర్యాలీ ప్రతిజ్ఞ చేశారు. తరువాత ఉమ్మడి కృష్ణ జిల్లా మానవత సమన్వయ కమిటీ చైర్మన్ పొట్లూరి వీర శేషగిరిరావు అత్తగారు తమ్మారెడ్డి జయప్రద జ్ఞాపకార్థము వితరణ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో గర్భిణీ స్త్రీలకు, ఇతర పేషెంట్లకు, పండ్లు పంపిణీ.. మొక్కలు నాటడం జరిగినది. ఈ క్రమంలో ఆసుపత్రి వైద్యులు డా॥ ఇందిరాదేవి, డా॥ కృష్ణ దొరై, డా॥ సుగుణవతిలు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థను వేనోళ్ళ కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఘంటసాల రామకృష్ణ సెక్రటరీ నందమూరి పద్మజ జాయింట్ సెక్రెటరీ చలువది మోహనరావు కోశాధికారి బచ్చు రాధాకృష్ణ ఈసీ మెంబర్ వాసుదేవరావు లక్ష్మయ్య చింతలూరి సత్యనారాయణ కోన రామారావు నాగేశ్వరరావు శర్మ రమేషు ప్రసాదు అర్జున్ రావు, శైలజ అనురాధ శైలజ చౌదరి యార్లగడ్డ సుధారాణి రాధ దూబ రాజేష్ దూబ రాంకుమార్ శాయని ప్రసాద్ శెట్టి నాగరాజు మోటూరు బాలు దూబ నంద కిషోర్ ఎం.డి. మస్తాన్ దూబ శివ శంకర్ పెరిశెట్టి రాజశేఖర్ పట్టపు మనోజ్ తదితరులు పాల్గొని సంస్థ బలోపేతం చేయడానికి కృషి చేస్తామని వాగ్దానం చేశారు.

# గణేష్ ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి.. డిఎస్పీ ధీరజ్ వినీల్



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** శుక్రవారం స్థానిక డీఎస్పీ కార్యాలయం నందు జరిగిన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గుడివాడ నియోజకవర్గం పరిధిలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే కమిటీ వారికి ముఖ్య సూచనలు తెలియజేశారు. గుడివాడ నియోజకవర్గ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించదలచిన వారు ముందస్తుగా కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఆ కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలి. పబ్లిక్ ప్రదేశాలలో విగ్రహాలు ఏర్పాటు చేయువారు సంబంధిత మున్సిపాలిటీ / పంచాయితీ వారి అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేయు ప్రదేశాలలో ప్రజలకు గాని ట్రాఫిక్ గాని ఎటువంటి ఆటంకాలు కలగజేయరాదు. పోలీస్ స్టేషన్ ద్వారా అధికారుల అనుమతి తీసుకుని మాత్రమే మైకులు సౌండ్ బాక్స్ లు వంటివి పెట్టుకోవాలి. రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించకూడదు. విద్యుత్ కనెక్షన్ నిమిత్తం విద్యుత్ అధికారులు నుండి అనుమతులు తప్పనిసరిగా పొందాలి. ఇతర మతాల వారికి గాని ప్రార్ధన మందిరాలకు గాని ఇబ్బంది కలగకుండా చూసుకోవాలి. సాంస్కృతిక కార్యక్రమాలు పేరిట అశ్లీల నృత్యాలు రికార్డింగ్ డాన్సులు, అసభ్య మేళములు వంటివి జరిపినట్లయితే తగిన చట్టమైన చర్యలు తీసుకొనబడును. బలవంతంగా ఎవరినైనా చందాలు వసూలు చేస్తే చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చర్యలు తీసుకోబడును. ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఊరేగింపు తేదీ మరియు ఊరేగింపులో పెట్టదలిచిన కార్యక్రమాలు వివరాలు ముందుగానే పోలీస్ వారికి తెలియజేసి ఊరేగింపులో ఉపయోగించే వాహనాలు డ్రైవర్ల రికార్డులు ఆధార్ కాపీలు పోలీసు వారికి ఇవ్వవలెను. వార్డులలో, వీధుల్లో వివిధ కూడళ్ల వద్ద మండపాలను ఏర్పాటు చేసుకుంటున్నామని పోలీసు వారికి తప్పనిసరిగా తెలియజేసి పై నియమాలు అన్ని తప్పకుండా పాటిస్తామని నోటరీ చేసి స్టేషన్ లో ఇవ్వాలి. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లు ఘర్షణలకు అవకాశం ఇవ్వకుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రజలు విజయవంతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ, రూరల్ సి.ఐ.లు శ్రీనివాస్, అనీష్, సోమేశ్వరరావు, ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు, తాలుకా ఎస్.ఐ. చంటిబాబు లు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకం పద్మ విభూషణ్ చిరంజీవి..!

- మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన జనసేన నేత సందు పవన్..



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** స్థానిక బొగ్గు బజార్ లోని సందు పవన్ కార్యాలయం వద్ద అభిమానులతో కలిసి కేకులు కట్ చేసి చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నేతలు.. ఈ సందర్భంగా సందు పవన్ మాట్లాడుతూ.పద్మవిభూషణ్ చిరంజీవి స్వయంకృషితో ఎదిగిన వ్యక్తి. ఆయన సినీ ప్రస్థానం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. రక్తదానం, సేవా కార్యక్రమాలతో సమాజంలో నిశ్శబ్ద విప్లవం తెచ్చిన చిరంజీవి ఎంతోమందికి ఆదర్శనీయం. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో మరెన్నో విజయాలు అందుకోవాలని మరెన్నో సినిమాలతో ప్రేక్షకులను అలరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పేర్ని జగన్, వెలుతురుమిల్లి గ్రామ సర్పంచ్ కొప్పినేని శేషు వేణి, స్థానిక నాయకులు.. కోన కేశవ, గాడి కిరణ్, వంగలపూడి రాము, మగసాల ఆదినారాయణ, బండారు నోబుల్ నాయుడు, గద్దం శ్రీనివాసరావు, గరిపాటి బాలాజీ, పెన్నేరు చంటి, శీతాల రామకృష్ణ, కందికొండ దుర్గ, బురిడీ శాంతి నాయుడు, వీర మహిళా నాయకురాలు. సీతాల సుభాషిని, కోటేశ్వరమ్మ, మరియు పెద్ద ఎత్తున చిరంజీవి అభిమానులు జనసేన కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లా ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐల్లో రెండో విడత కౌన్సిలింగ్‌కు దరఖాస్తుల ఆహ్వానం

**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి కృష్ణా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటిఐ ల్లో రెండవ విడత కౌన్సిలింగ్ అనంతరం మిగిలిన సీట్ల భర్తీకి ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ ఐటిఐ కళాశాల కన్వీనర్ / ప్రిన్సిపల్ శ్రీమతి ఓ. మంజులా దేవి తెలిపారు. ఎనిమిది, పదో తరగతి ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఐటిఐ.ఏపీ.జీవోవి.ఇన్ లో దరఖాస్తులను ఈనెల 26వ తేదీ లోగా డౌన్లోడ్ చేసుకుని పూర్తిచేసి 27వ తేదీలోగా విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఐటిఐ కాలేజీలలో చేరాలి అనుకునే వారు ఈనెల 29వ తారీఖున కౌన్సెలింగ్‌కు అటెండ్ అవ్వాలి అలాగే ప్రైవేట్ ఐటిఐ కాలేజీల్లో చేరాలి అనుకునే వారు ఈనెల 30వ తారీఖున కౌన్సిలింగ్‌కు అటెండ్ అవ్వాలి అని తెలియపరిచారు. సందేహాలను నివృత్తి కోసం గుడివాడ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలోని హెల్ప్ డెస్క్ ని సంప్రదించాలని, 08674-295953, 8297574757, 9346118232 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు. దరఖాస్తులు పూరించే సమయంలో ఏ తప్పు రాకుండా చూసుకోవాలని కౌన్సిలింగ్ సమయంలో ఒరిజినల్ ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోతే ప్రవేశానికి అనర్హులుగా ప్రకటిస్తామని చెప్పారు.

# ఉన్నతమైన లక్ష్యాలు విద్యార్థులు ఏర్పాటు చేసుకోవాలి



**గుంటూరు, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** స్థానిక టి జె పి యస్ కళాశాల లో బి యస్ సి తృతీయ సంవత్సరం చదువుతున్న ఆళ్ళ స్వరాజ్య లక్ష్మి కౌండిన్య (ఐ ఏ ఎస్) అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాస రచన మరియు వక్తృత్వం పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ కె వి బ్రహ్మం విద్యార్థిని అభినందించారు. ప్రతి ఒక్క విద్యార్థి కూడా విద్యార్థి దశలో స్పష్టమైన మరియు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని, లక్ష్య చేదనలో ఎదురయ్యే స్థితిగతులను ఎదుర్కొని లక్ష్యాన్ని సాదించి, జీవితాలలో స్థిర పడాలని పేర్కొన్నారు. ఎన్ని సమస్యలు వచ్చినా ఆత్మ విశ్వాసాన్ని, ధైర్యాన్ని ఎప్పుడూ కోల్పోవద్దని చెప్పారు.

# కొత్త బార్ పాలసీలో అప్లికేషన్ ఫీజు రీఫండ్ పై మరింత స్పష్టత

- నాలుగు దరఖాస్తులు రాకున్నా, లాటరీ జరగకున్నా ఫీజు వాపస్
- ఎక్సైజ్ కమీషనర్ నిషాంత్ కుమార్



**అమరావతి,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** కొత్త బార్ పాలసీ 2025%-%28 కింద ఏదైనా బార్‌కు నాలుగు దరఖాస్తులు రాకపోవడం వల్ల లాటరీ జరగకపోతే, అభ్యర్థులు చెల్లించిన అప్లికేషన్ ఫీజు తిరిగి చెల్లిస్తామని ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ , ప్రొహిబిషన్ కమీషనర్ నిషాంత్ కుమార్ స్పష్టం చేశారు. కొత్త పాలసీ ప్రకారం ఓపెన్ కేటగిరీలో 840 బార్లు, రిజర్వ్ కేటగిరీ (గీతకులాలు)లో 84 బార్లు లాటరీ ద్వారా కేటాయించబడతాయి. ఒక బార్‌కు కనీసం నాలుగు దరఖాస్తులు రావాలి అనే నిబంధన ఉంది. ఒకవేళ లేకపోతే నాలుగు దరఖాస్తులు రాకపోతే లాటరీ నిర్వహణ జరగదని, దాని తేదీ పొడిగిస్తారని గతంలో విడుదల చేసిన రూల్స్ పేర్కొన్నాయి. అయితే అప్లికేషన్ ఫీజు (రూ. 5 లక్షలు) రీఫండ్ అవుతుందా లేదా అన్న విషయంలో అభ్యర్థుల్లో అనుమానాలు వచ్చాయి. మరోవైపు ఫీల్డ్ ఆఫీసర్లు కూడా ఈ అంశంపై సూచనలు కోరారు. దీనిపై నిషాంత్ కుమార్ స్పష్టత ఇస్తూ, “నాలుగు దరఖాస్తులు రాకపోవడం వల్ల డ్రా జరగకపోతే అభ్యర్థులకు అప్లికేషన్ ఫీజు తప్పనిసరిగా తిరిగి ఇవ్వబడుతుదన్నారు. ఫీల్డ్ ఆఫీసర్లు ఈ విషయాన్ని అందరికీ తెలియజేసి, మరింత మంది అభ్యర్థులు దరఖాస్తు చేసేలా చూడాలని కమీషనర్ ఆదేశించారు.

# పిఠాపురం వాసవి ఆలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు





**పిఠాపురం,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణంలో కొలువైయున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం విశేషంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు జరిగాయి. ఉదయం ఆలయంలో వాసవి అమ్మవారికి అభిషేకము, అర్చన అనంతరం విశేష అలంకరణ చేపట్టారు. ఈ శ్రావణమాస వరలక్ష్మి వ్రతాల్లో ఆర్యవైశ్య మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వరలక్ష్మీ వ్రతాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు, రవిక, దంగేటి నూకపండు, తాతాజీ, తవ్వ సురేష్ కుమార్, ఆలయ అధ్యక్షులు దంగేటి సత్యనారాయణమూర్తి, ఇమ్మిడిశెట్టి రామకృష్ణ, కంచర్ల నగేష్ ,ఇమ్మిడిశెట్టి ప్రసాద్, చెక్కా వీరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు



**కోడూరు, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** పద్మ విభూషణ్ మెగా స్టార్ చిరంజీవి 70వ పుట్టిన రోజు వేడుకలు కోడూరు మండల జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కోడూరు ప్రధాన సెంటర్లో భారీగా టపాసులు కాల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. చిరంజీవి సినిమా రంగంలోనే అభిమానుల ఆదరణ పొందటమే కాక, బ్లడ్ బ్యాంకు ను నిర్వహిస్తూ ఆపదలో ఉన్నవారికి బాసటగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశ్వ సాహితీ కళావేదిక కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ తురగా సూర్యారావు నియామకం.



**కాకినాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** విశ్వ సాహితీ కళావేదిక ఈనెల 17వ తేది విజయవాడలో 200 మంది కవులతో డాక్టర్ పూర్ణచందు,గజల్ శ్రీనివాస్ తో బాటు అనేకమంది సాహితీ వేత్తలు పాల్గొన్నారు.ఈ మహాసభ అధ్యక్షురాలు కొల్లి రమావతి సారధ్యంలో జరిగినది.అన్ని జిల్లాలకు కమిటీలు నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. కాకినాడ జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ తురగా సూర్యారావు నియమితులయ్యారు. ఈ నియామకం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ రమావతి,రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.కళా వేదిక అభివృద్ధికి అన్నివిధాల సహాయ సహకారములు అందిస్తానని తెలియజేశారు.

# రక్తదానం చేసిన టిడిపి యువనేత యక్కలి మణిదీప్

## -థాంక్యూ మణిదీప్ అంటూ అభినందిస్తున్న స్థానికులు..



**గుడివాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** పట్టణానికి చెందిన టిడిపి యువ నాయకుడు యక్కలి మణిదీప్ రక్తదానం చేశారు. గుడివాడ ట్రెండ్ సెట్ మాల్‌లో పనిచేసే మహిళకు అత్యవసరంగా ఎ పాజిటివ్ రక్తం కావాలని సామాజిక మాధ్యమాల్లో సమాచారం తెలుసుకున్న మణిదీప్‌ను సత్వరమే స్పందించి విజయవాడ సిద్ధార్థ హాస్పటల్‌కు వెళ్ళి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా థాంక్యూ మణిదీప్ అంటూ పలువురు అభినందించారు. అలాగే త్వరలో జరగబోవు వినాయక చవితి ఉత్సవాలకు బంటుమిల్లి రోడ్డులో భారీ ఎత్తున ఉత్సవాలు చేయుటకు సిద్ధమవుతున్న సోదరుడు మణిదీప్‌కు వినాయక ఆశీస్సులు ఉండాలని ఆ పలువురు ఆకాంక్షించారు.

# నిరుపేదల పూర్తి ఆరోగ్య భద్రత నాది

● ముగ్గురు కుటుంబాలకు కేవలం 1గంటలో సుమారు రూ:07.లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్. ఓ. సీ. పత్రాలు అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి ● నాణ్యమైన వైద్యం కోసం ప్రభుత్వం రూ. వేల కోట్లు మంజూరు ● పేదల మెరుగైన వైద్యానికి గొప్ప వరం ముఖ్యమంత్రి సహాయనిధి రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ● నూజివీడు నియోజకవర్గంలో మెరుగైన వైద్యం కోసరం ఆర్థిక భరోసా ముగ్గురికి గాను సుమారు.రూ.07లక్షల, ఎల్. ఓ. సీ పత్రాలు అందజేసిన మంత్రి



**నూజివీడు/ముసునూరు,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** నిరు పేదల నాణ్యమైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, డబ్బులు లేక మెరుగైన వైద్యానికి నోచుకోక అవస్థలలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి, అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ముసునూరు మండలంలో ముగ్గురు కుటుంబాలకు గాను 07లక్షల ఎల్. ఓ. సీ. పత్రాలను బాధిత కుటుంబాలకు అందజేసిన మంత్రి,ముసునూరు మండలం, లోపూడి,రమనక్క పేట గ్రామాలకు చెందిన, పి. మహేష్ బాబు, జి, ప్రియాంక, ఎన్, లక్ష్మణరావు కుటుంబ సభ్యులు తాము ఆర్థిక ఇబ్బందులు వలన మెరుగైన వైద్యం చేయించుకోలేక బాధపడుతున్నామని, ఏలిన వారు అర్హతగా ఆదుకోవాలని మంత్రివర్యులను కోరగా తక్షణమే స్పందించి, సుమారు, రూ.07లక్షల ఎల్. ఓ. సీ. పత్రాలు అందజేసారు. లోపూడి గ్రామానికి చెందిన,పి. మహేష్ బాబుకి, రూ.3.50లక్షల. రమనక్క పేట గ్రామానికి చెందిన జి, ప్రియాంకకి,రూ.1.50లక్షల, లోపూడి గ్రామానికి చెందిన, ఎన్,లక్ష్మణరావు కుటుంబానికి,రూ.2లక్షల ఎల్. ఓ. సీ. పత్రాలను అందజేసిన మంత్రి. గతంలో వైద్యం చేయించుకున్న వారు కూడా వైద్యం చేయించుకున్న బిల్లులను మా కార్యాలయంలో అందజేస్తే ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం వెంటనే అందజేస్తానన్నారు. మెరుగైన వైద్యానికి కూటమి ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేస్తుందని ప్రజలంతా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని ప్రజలంతా మెరుగైన వైద్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర మంత్రి పార్థసారధికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న మా కుటుంబాన్ని దేవుడిలా ఆదుకొన్నారని ఇలాంటి మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని, తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కుటుంబ సభ్యులు తమ హర్షాన్ని కృతజ్ఞతను తెలియజేసారు,ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా ఘనంగా బీపి మండల్ జయంతి ఉత్సవాలు

**-బీసీ నేతలు రాగం నాగేందర్ యాదవ్ మరియు బేరి రామచందర్ యాదవ్ లు వెల్లడి**



**హైదరాబాద్, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి వారోత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శేరి లింగంపల్లి ప్రముఖ బీసీ నాయకులు, కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో కలిసి బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించటం జరిగింది. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బిపి మండల్ అమర్ హై.. బీపీ మండల్ ఆశయాన్ని సాధిస్తాం ..బిపి మండల్ సిఫార్లను వెంటనే అమలు చేయాలి%శ్రీ%ని నినాదాలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా బీపీ మండల్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. బీపీ మండల్ అమరహే నినాదాలతో మనకు సామాజిక రాజకీయ న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. మన ఐకమత్యమే మనకు బలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని మనమందరం మన ఓట్లు మనం వేసుకుంటే గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు 70 శాతం సీట్లను వార్డ్ మెంబర్ నుండి పార్లమెంట్ మెంబర్ వరకు మనమే గెలుచుకుంటామన్నారు. మనం ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందనీ, బీసీలందరూ కుల సంఘాలను అన్ని విధాల అందర్నీ కలుపుకొని మన ఓట్లు మనం వేసుకోవాలన్నారు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల బహుజన రాజ్యం రావాల్సిందేనని, దానికి సమయం ఆసన్నమైందన్నారు. ఇన్నాళ్లు మనలో చదువు లేక జ్ఞానం లేక రాజకీయ అవగాహన లేక వెనుకబడి ఉన్నామని,ఇప్పుడు అందరిలో చైతన్యం వచ్చిందనీ, అందరూ ఏకం కావాలి మరియు ఈ బీసీ ఉద్యమాన్ని కొనసాగించండన్నారు. బీసీ ఉద్యమానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా తప్పక ఉంటున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా రాబోయేది బీసీల రాజ్యమే అని ఆయన పేర్కొన్నారు. నా వద్దకు విద్య, వైద్యం కు ఎలాంటి సమస్య తీసుకొని వచ్చిన శాయాశక్తుల మీ అందరికీ నేను సహకరించి, సహాయం చేస్తా అన్నారు. ఈ బీసీ ఉద్యమంలో ఎప్పుడు కూడా నా మద్దతు ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , శేర్లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శిబి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు బిసి సంక్షేమ సంఘం ఉపా ధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ , ఆర్టీసీ సురేష్ యాదవ్, వడ్డెర సంఘం కిషోర్, పద్మశాలి సంఘం అశోక్, రజక సంఘం రాజేష్, విశ్వకర్మ సంఘం హరి చారి, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, సైదులు యాదవ్, మణికంఠ, మహిళా మండలి ఈ అమ్మాయి జి అధ్యక్షురాలు సంగమ్మ,, విజయలక్ష్మి కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు, శేరిలింగంపల్లి అధ్యక్షురాలు లలితారాణి, మరియు బి.సి. మహిళా మణులు, అభిమానులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతమే లక్ష్యం

**-ఎపిసిసి ఓబిసి కాంగ్రెస్ చైర్మన్ శొంఠి నాగరాజు**



**ఏలూరు,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** రాష్ట్ర పర్యటన భాగంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ కాంగ్రెస్ స్టేట్ చైర్మన్ శొంఠి నాగరాజు ఏలూరు జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగాన్ని బలోపేతం చేసే దిశగా ఏడు నియోజకవర్గాల కోఆర్డినేటర్ల సమన్వయంతో కొత్తగా ఈ మధ్య జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కట్టా నాగరాజు ని నియమించారు. అదే విధంగా రాబోయే పర్యటనలోపు ఏడు నియోజకవర్గాల నుంచి నియోజకవర్గ చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు అలాగే మండల చైర్మన్, వైస్ చైర్మన్ స్థాయిలో కమిటీలు పూర్తి చేసి బీసీలకు కాంగ్రెస్ పార్టీలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు కోరారు. "దేశంలో 70 ఏళ్లుగా ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మైనార్టీలకు అండగా నిలిచిన పార్టీ ఒక్కటే కాంగ్రెస్ పార్టీ. ఈ పార్టీనే సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం నిరంతరం పోరాడింది. ఆంధ్రప్రదేశ్‌లో షర్మిలమ్మ కొత్త నాయకత్వం లో కాంగ్రెస్ మరింత బలంగా ఎదుగుతుంది. రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ దేశ ప్రధానమంత్రి అవ్వబోతున్నారు. ఆయనను ప్రధాని చేసే వరకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త వెనకడుగు వేయరాదు" అని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏలూరు పట్టణంలోని గాంధీ మైదానం గురించి మాట్లాడుతూ "మహాత్మా గాంధీ 2000 మందితో ప్రజాసభ నిర్వహించిన పవిత్ర స్థలమే ఈ గాంధీ మైదానం. ఇది ఏలూరు నగరానికి గర్వకారణం. రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఇక్కడ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అయితే దురదృష్టవశాత్తు జనసేన కార్యకర్తలు ఈ మైదానం కి అణిచి గాంధీ ని అవమానించేలా స్థూపం నిర్మించడం తీవ్రంగా ఖండనీయమైన చర్య. పవన్ కళ్యాణ్ గారు తరచుగా గాంధీ స్ఫూర్తిని ఉదహరిస్తారు అలాంటి నాయకుడి కార్యకర్తలు ఇలా చేయడం తగదు. దీనిపై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ కు రిప్రజెంటేషన్ ఇచ్చాము. స్థానిక ప్రజాప్రతినిధులతో కూడా మాట్లాడాం. గాంధీ గారికి గౌరవం ఉంటే ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని మేము కోరుతున్నాము" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు కొత్తగా నియమితులైన జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కట్టా నాగరాజు ఏడు నియోజకవర్గాల కోఆర్డినేటర్లు జిల్లా ఓబీసీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**హనుమాన్ జంక్షన్, ఆగష్టు 22 (వార్తాప్రభ) :** సినీ నటుడు మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదిన సందర్భంగా కానుమోలు కోపరేటివ్ బ్యాంకు నందు రాణా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్క నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నకోపరేట్ బ్యాంక్ ప్రెసిడెంట్ దాన్నే దుర్గారావు మాట్లాడుతూ పకృతిని మనం కాపాడితే పకృతి మనల్ని కాపాడుతుందని సందేశాన్ని వ్యాప్తి చేస్తున్న రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు సుంకర సాంబశివ రాయల్ అభినందనీయుడుఅన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ముత్యాల విక్రమ్ రాణా వెంకటేష్, సొసైటీ అధ్యక్షులు సుంకర సాంబశివ రాయల్, కానుమోలు గ్రామ కమిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాన్నే మల్లికార్జున రావు, చింతా ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.




# ఇంకా లభ్యంకాని కంటింజెంట్ వర్కర్ చిరంజీవి ఆచూకీ

● ఆందోళన చెందుతున్న చిరంజీవి కుటుంబ సభ్యులు ● రెండవ రోజు ఆసుపత్రి ఎదుట నిరసన దీక్ష చేపట్టిన కుటుంబ సభ్యులు, బంధువులు ● వైద్యశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపిస్తున్న బంధువులు ● క్షణికావేశంలో ఆసుపత్రి అద్దాలు పగులగొట్టిన ఆందోళన కారులు ● ఆందోళన కారులకు వార్నింగ్ ఇచ్చిన ఎస్ఐ ● చిరంజీవి కుటుంబ సభ్యుల నుంచి ఫిర్యాదులు స్వీకరించిన డి ఎం అండ్ హెచ్ వో సుహాసిని ● సమగ్ర విచారణ జరుపుతామని హామీ ఇచ్చిన జిల్లా వైద్యాధికారిణి సుహాసిని ● పోలీసులకు సహకరించాలన్న ఎస్సై సతీష్ కుమార్









**జి.కొండూరు,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కంటింజెంట్ వర్కర్ గా విధులు నిర్వహిస్తున్న మందా చిరంజీవి ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు.రెండవరోజు శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట చిరంజీవి కుటుంబ సభ్యులు,బంధువులు నిరసన దీక్ష చేపట్టారు.వైద్యశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించా రు.జి.కొండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో గత 30 ఏళ్లుగా కంటింజెంట్ వర్కర్ గా పనిచేస్తూ అనుమానాస్పద స్థితిలో ఈ నెల 21వ తేదీ ఉదయం కనిపించకుండా పోయిన మందా చిరంజీవి ఆచూకీ ఇంకాలభ్యం కాలేదు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు,కొందరు ఎస్సీ కాలనీ వాసులు కలసి ఆసుపత్రి ఎదుట పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు.స్థానిక వైద్యాధికారిణి ప్రసన్న రాణి ఫిర్యాదు మేరకు ఎన్టీఆర్ జిల్లా వైద్యాధికారిని సుహాసిని ఇతర అధికారులు కలసి స్థానిక పోలీసులు సమక్షంలో మంద చిరంజీవి కుటుంబ సభ్యుల నుంచి రాతపూర్వకంగా ఫిర్యాదులను సేకరించారు.మా అమ్మ చిరంజీవి మిస్సింగ్ అవ్వటానికి ప్రధాన కారణం స్థానిక ఆసుపత్రిలో యు డి సి గా పనిచేస్తున్న శ్రీనివాసరావు వేధింపులే అంటూ చిరంజీవి కుమార్తెలు డి ఎం అండ్ హెచ్ ఓ కు వివరించారు.ఆమె మానసికంగా కృంగిపోయి డ్యూటీ ముగించుకొని గురువారం ఉదయం కనిపించకుండా పోయిందని వారు ఆమె ముందు ఆవేదన వ్యక్తం చేశారు.చివరిసారిగా నా భార్య ఫోన్ చేసి తనను వెతకొద్దంటూ మాట్లాడి ఫోను స్విచ్ ఆఫ్ చేసిందని చిరంజీవి భర్త మందా ఏసుదాసు అధికారులకు వివరించారు.దీనికి ప్రధాన కారణమైన యుడిసి ని ఉద్యోగం నుంచి సస్పెండ్ చేయాలని చిరంజీవి కుటుంబ సభ్యులు కుమార్తె రజిని, కుమారుడు రాజా, భర్త ఏసుదాసులు అధికారులకు మొరపెట్టుకున్నారు.

**ఆసుపత్రి వద్ద నిరసన చేయొద్దు:** ఆసుపత్రి వద్ద చేస్తున్న నిరసనను తక్షణమే విరమించుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, పోలీసులు చిరంజీవి కుటుంబ సభ్యులు, బంధువులు చెప్పినప్పటికీ వినలేదు. కొద్దిసేపు నిరసనకారులు ఆరోగ్య శాఖ అధికారులు, పోలీసులతో ఘర్షణ పడ్డారు. ఆ సమయంలో కొందరు ఆకతాయిలు క్షణికావేశంలో ఆసుపత్రికి సంబంధించిన మీటింగ్ హాలు, వైద్యాధికారిని గది కి సంబంధించిన అద్దాలను రాళ్లతో పగలగొట్టారు.దీంతో వైద్యాధికారులు, ప్రజాప్రతినిధులు కొంత సహనం వ్యక్తం చేశారు. తాము మంద చిరంజీవి కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేస్తామని,దీనిపై పూర్తిస్థాయిలో విచారణ చేపడతామని అందుకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు సహకరించాలని వైద్యాధికారిణి సుహాసిని కోరారు.పోలీసులకు పూర్తిస్థాయిలో కుటుంబ సభ్యులు బంధువులు సహకరిస్తే చిరంజీవి సమస్య పరిష్కారం అవుతుందని దయచేసి సహకారించాలని,తమతో ఉండి తమకు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్సై కె.సతీష్ కుమార్ వారిని కోరారు.గత రెండు రోజుల నుంచి రెడ్డిగూడెం,మైలవరం, జి.కొండూరు, ఇబ్రహీంపట్నం, విజయవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సిసి పుటేజీలను పరిశీలించామని తమ ప్రయత్నాలు చేస్తున్నామని ఎస్సై సతీష్ కుమార్ అక్కడున్న అధికారులకు బాధితులకు తెలిపారు.ఎస్సై సూచన మేరకు చిరంజీవి కుటుంబ సభ్యులు బంధువులు పూర్తిస్థాయిలో సహకారం అందిస్తామన్నారు.ఇదిలా ఉండగా స్థానిక ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, గ్రామ సర్పంచ్ మండల అరుణ,సొసైటీ ప్రెసిడెంట్ పజ్జూరు శ్రీనివాసరావు,కేడి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వేములకొండ రాంబాబు మందా చిరంజీవి కుటుంబ సభ్యులను బంధువులకు తమ సంఘీభావం తెలిపారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో తహశీల్దార్ సిహెచ్ వెంకటేశ్వర్లు,ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు ఉన్నారు.

# అక్రిడేషన్ల పై జిల్లాలకు త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తాం

**-సమాచారశాఖ ఉన్నతాధికారులను కలిసిన ఏపీ యు డబ్ల్యూజే బృందం**



**విజయవాడ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** వర్కింగ్ జర్నలిస్టులకు ఇచ్చే అక్రిడేషన్ల విషయంలో సమాచార శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిపైన జిల్లాలకు తగిన మార్గదర్శకాలు త్వరలోనే జారీ చేస్తామని సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయిన్ డైరెక్టర్ కిరణ్ తెలిపారు. అక్రిడేషన్ల అంశానికి సంబంధించి ఉత్తర్వులను ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన అనంతరం ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు ఏచూరి శివ, విజయవాడ ప్రెస్ క్లబ్ కార్యదర్శి దాసరి నాగరాజు, సీనియర్ పాత్రికేయులు ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం సమాచార శాఖ అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత, జాయిన్ డైరెక్టర్ కిరణ్లలో చర్చించింది. కమిటీ లో జర్నలిస్టుల సంఘాలకు ప్రాతినిధ్యం ఇవ్వటం, విధివిధానాలపైన ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధుల బృందం వారితో సుదీర్ఘంగా చర్చించింది. సమాచార శాఖ ప్రధాన కార్యాలయం నుంచి జిల్లాల్లో ఉన్న సమాచార శాఖ అధికారులకు ఇంకా ఎలాంటి ఆదేశాలు వెళ్లకుండానే ...కొన్ని జిల్లాల్లో అక్రిడేషన్లకు ప్రతిపాదనలు పంపాలని పాత్రికేయులకు ఆయా జిల్లా సమాచారం శాఖ అధికారులు కోరుతున్న అంశాన్ని ఏపీడబ్ల్యూజే నాయకులు సమాచార శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపైన స్పందించిన ఉన్నతాధికారులు ఇంకా జిల్లాలకు ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని, త్వరలోనే వారికి తగిన మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ల్లోని అంశాలను ప్రాతిపదికగా తీసుకొని ఆయా సంఘాలు కు ప్రాతినిధ్య వహించే అంశాలు, ఉన్ననిబంధనలను, పాటించాల్సిన విధి విధానాలను గురించి సమగ్రంగా జిల్లాలోని సమాచార శాఖ అధికారులకు తెలియజేస్తామని వారు చెప్పారు. వివిధ విభాగాల్లో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందివ్వడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందని ,పనిచేసే ఏ ఒక్క జర్నలిస్టుకు కూడా అన్యాయం జరగదని వారు హామీ ఇచ్చారు. దీనికి తగిన విధంగానే ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించిందని వారు తెలిపారు. రాష్ట్రస్థాయి అక్రిడేషన్ల కమిటీ, జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇచ్చారు.

# సీనియర్ జర్నలిస్ట్ సమావేశాలు విజయవంతం

● పలు తీర్మానాలతో జాతీయ ఫెడరేషన్ కమిటీ ఏర్పాటు ● జాతీయ ఉపాధ్యక్షులు గా ఆంధ్ర రాష్ట్రం నుండి డా. టి. జనార్ధన్ ఎన్నిక



**తిరుపతి ,ఆగష్టు 22 (వార్తాప్రభ) :** కేరళ రాజధాని తిరువనంతపురంలో ఆగస్టు 19,20,21 తేదీల్లో జరిగిన సీనియర్ జర్నలిస్టుల ఆవిర్భావ జాతీయ మహా సభ విజయవంతమైంది .కేంద్రం ఫించన్ ,ఆరోగ్య బీమా తదితరాలు, జాతీయ విధానం ప్రకటించాలని జాతీయ సమావేశాలు డిమాండ్ చేసాయి. 21 రాష్ట్రాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరైనారు. సమావేశాల మూడోరోజు సీనియర్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆవిర్భవించింది. ఫెడరేషన్ జెండా, లోగోను కేరళ సమావేశాల ఆహ్వాన సంఘ సభ్యుడు ఫ్రాంకోయిస్ లూయిస్ ప్రదర్శించారు.21 మందితో జాతీయ కార్యవర్గ కమిటీ ఎన్నికయింది. ఈ సందర్భంగా మహాసభ వెటరన్స్ కు ఫించన్ తో పాటు, ఆరోగ్య సహాయం కేంద్రం అందించాలని డిమాండ్ చేసింది.ఇప్పటికే 16 రాష్ట్రాల్లో ఫించన్ ఇస్తున్నా అది ఒకే విధానంగా లేదని మహాసభ అభిప్రాయం పడింది.. కేరళ రాష్ట్రం 1971లోనే దేశంలో మొట్టమొదటి సారిగా సీనియర్ జర్నలిస్టులకు ఫించన్ ఇచ్చిన గౌరవం దక్కిందని సభలో పాల్గొన్న పలురాష్ట్రాల ప్రతినిధులు ప్రశంసలు కురిపించారు దేశంలోనే ప్రస్తుతం మహారాష్ట్ర,మధ్యప్రదేశ్ రూ.20 వేలు అత్యధికంగా ఫించన్ ఇస్తున్నాయని ఆదిశగా అన్ని రాష్ట్రాలో అమలుకు వత్తిడి తీసుకొని రావాలని పేర్కొన్నారు.దేశంలో చాలా రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టుల ఆర్థిక స్థితి దారుణంగా ఉంది.వారికి ఫించన్ తో పాటు ఆరోగ్యనిధి ఏర్పాటు చేయాలని వెటరన్స్ కు జాతీయ ఆరోగ్య విధానం ప్రకటించాలని మహాసభ డిమాండ్ చేసింది..జర్నలిస్టుల సంక్షేమ నిధిని రాష్ట్రాల సమన్వయంతో ఏర్పాటు చేసి కేంద్రం ఇవ్వాలని తీర్మానం చేశారు. కరోనా సందర్భంగా రద్దు చేసిన రైల్వే పాసులను పునరుద్ధరించాలని, అస్సాంలో సీనియర్ జర్నలిస్టులపై పెట్టిన దేశద్రోహం కేసులు ఉపసంహరించాలని డిమాండ్ చేసింది. కేరళ సీనియర్ జర్నలిస్టుల ఫోరం దేశంలోని సీనియర్ జర్నలిస్టులను ఒకే గొడుగు క్రిందకు తేవాలని సంకల్పించి ఈ సభలను ఏర్పాటుచేశారు.వరుసలో మొదట ఉన్న ఆంధ్రప్రదేశ్ లో సీనియర్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా ఉందనే అభిప్రాయం వెళ్ళడించారు..గత ఐదేళ్లుగా వెటరన్స్ కు ఫించన్ ఇవ్వాలని ఏపీ వెటరన్ జర్నలిస్ట్స్ యూనియన్ అనేక సార్లు రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రాలు ఇవ్వడం, సంప్రదింపులు జరిపినా నేటికీ ఫలితం లేదని జాతీయ సభ దృష్టి కి తీసుకు వచ్చారు.. కేరళ సమావేశాలకు ఏపీ నుంచి ఏడుగురు ప్రతినిధులు హాజరయ్యారు. జాతీయ ఫెడరేషన్ కు రాష్ట్ర అధ్యక్షుడు డా. టి జనార్దన్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.అలాగే మరో నలుగురు యంవి. రామారావు, (విజయవాడ ), ఆజాద్ ( అనంతపూర్), నాగార్జున్ (మంగళగిరి ), యం.నరేంద్రరెడ్డి.( తిరుపతి )జాతీయ కమిటి సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. జాతీయ ఫెడరేషన్ అధ్యక్షులుగా ఢిల్లీ కి చెందిన సందీప్ దీక్షిత్,ప్రధాన కార్యదర్శిగా కేరళ కు చెందిన చేకుట్టి ఎంపికయ్యారు. ఈ సమావేశాలు రెండో రోజు కేరళ సీఎం పినరయి విజయన్ హాజరై మద్దతు తెలిపారు. తాము ప్రారంభించిన సీనియర్ జర్నలిస్టుల ఫించన్ పథకాన్ని ఆదర్శంగా జాతీయ స్థాయిలో అమలు చేయాలని సూచించారు.సీనియర్స్ పాత్ర నేటి సమాజానికి అవసరమన్నారు.జర్నలిజం కొందరి చేతుల్లోకి వెళ్లడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. మూడోరోజు సమావేశాలకు అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు యూడీఎఫ్ నేత సతీషన్ హాజరై వచ్చే మే నాటికి తాము అధికారంలోకి వస్తామని కేరళ వెటరన్స్ కు ఫించన్ పెంచుతామన్నారు. జాతీయ ఫించన్ విధానం ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు.. మూడో రోజు రాష్ట్రాల వారీ ప్రతినిధులు వరుసగా తమ అభిప్రాయాలు వెల్లడించారు. ముగింపు సమావేశంలో మిజోరం మాజీ గవర్నర్ శ్రీధరన్ పిళ్లే ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మాజీ కేంద్ర మంత్రి కేవీ థామస్,రాష్ట్ర మాజీ మంత్రి కునాలీ కుట్టీ హాజరై వెటరన్స్ కు మద్దతు ప్రకటించి పింఛన్ జాతీయ విధానానికి కేంద్రంపై వత్తిడి తెస్తామన్నారు. 19 వతేదీ ఫోటో ప్రదర్శన ఏర్పాటు చేసారు.దాన్ని కేరళ మంత్రి రాజేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ బాబు అధ్యక్షత వహించారు. రెండోరోజు జర్నలిస్టుల సమస్యలు,సవాళ్లపై సెమినార్ నిర్వహించారు.సీనియర్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు అలెగ్జాండర్ శాం,ప్రధాన కార్యదర్శి విజయకుమార్, ఆహ్వాన సంఘం అధ్యక్షులు ముండక్కయాం,కన్వీనర్ కరియం రవి, నాయకులు చేకుట్టి,ఆనందం వంటి నాయకులు గత మూడు నెలలుగా చేసిన కృషితో జయప్రదమైంది. మహాసభ డెలిగేట్లకు రెండురోజుల పాటు సజావుగా బస,భోజన వసతి ఏర్పాటు చేసారు. సీనియర్ జర్నలిస్టులకు తమ గోడు చెప్పుకునేందుకు ఎస్ జె ఎఫ్ఐ ఉందనే ధైర్యంతో వెటరన్స్ ఆనందంగా వెనుదిరిగారు. కేంద్రం త్వరలో స్పందించి వారికి న్యాయం చేస్తుందని ఆశిద్దాం.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188